www.nagaranijam.com
PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 257 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 6శనివారండిసెంబర్,2025 | పేజీలు : 4+4 | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| 6 Volume : 13 | Issue : 256 | Rangareddy | Editor : Yela.Purushotham | 5, saturdayday, December, 2025 | Pages : 4 +4 | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## గడ్డం శేఖర్ యాదవ్ ను సర్పంచ్ గా ఎన్నుకోండి - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

- నర్కూడ ప్రజలు యువ నేతకు పట్టం కట్టాలని సూచించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- శంషాబాద్ (మం) నర్కూడలో గడ్డం శేఖర్ యాదవ్ తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మాజీ జెడ్పిటీసీ నీరటి తన్వి రాజు ముదిరాజ్



రాజేంద్రనగర్,డిసెంబర్ 5(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని నర్కూడ లో చురుకైన యువ నేత గడ్డం శేఖర్ యాదవ్ ను సర్పంచ్ గా ఎన్నుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రజలకు పిలుపునిచ్చారు. చురుకైన నేతగా నిరంతరం ప్రజల్లో ఉండే శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ను సర్పంచ్ గా ఎన్నుకుంటే నర్కూడ గ్రామం అన్ని రంగంలో అభివృద్ధి చేస్తామని ప్రకాష్ గౌడ్ భరోసా ఇచ్చారు. శుక్రవారం నాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా శంషాబాద్ మండలం లోని నర్కూడ లో పర్యటించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, శంషాబాద్ మండల్ మాజీ జడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్ కాంగ్రెస్ మద్దతు దారు సర్పంచ్ అభ్యర్థి గడ్డం శేఖర్ యాదవ్ తో పాటు వార్డు సభ్యుల తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో విస్తృతంగా పాదయాత్ర నిర్వహించి ఓటర్లను కలుసుకున్నారు. ఈ సందర్భంగా నర్కూడ చౌరస్తాలో ఏర్పాటుచేసిన ప్రచార సభలో మాట్లాడిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.... గడ్డం శేఖర్ యాదవ్ నిరంతరం ప్రజల సమస్యలపై పోరాటం చేసే చురుకైన నాయకుడని కితాబిచ్చారు. ప్రజల సమస్యలపై అవగాహన ఉన్న యువ నాయకుడిని సర్పంచ్ గా ఎన్నుకుంటే గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ప్రకాష్ గౌడ్ సూచించారు. అధికార పార్టీ మద్దతు దారులను సర్పంచ్ గా ఎన్నుకుంటే గ్రామ అభివృద్ధికి ఎలాంటి అవరోధం ఉండదని ఆయన అభిప్రాయపడ్డారు. పంచాయతీ ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటు వేసి గడ్డం శేఖర్ యాదవును భారీ మెజార్టీతో సర్పంచ్ గా ఎన్నుకోవాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రజలకు సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున అధికార పార్టీ మద్దతుదారులు గ్రామ సర్పంచులు గా ఉంటేనే అభివృద్ధి తొందరగా సాధ్యమవుతుందని ప్రకాష్ గౌడ్ అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో ప్రజలు విజ్ఞతతో ఆలోచించి యువ నేత గడ్డం శేఖర్ యాదవ్ ను సర్పంచ్ గా ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు.

- **అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా - సర్పంచ్ అభ్యర్థి గడ్డం శేఖర్ యాదవ్**

ఈసారి గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటు వేసి నర్కూడ సర్పంచ్ స్థానానికి తనను ఎన్నుకోవాలని గడ్డం శేఖర్ యాదవ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ గా తనకు అవకాశం ఇస్తే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో నర్కూడ గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శనీయంగా తీర్చిదిద్దుతానని శేఖర్ యాదవ్ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల్ మాజీ జెడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్, పార్టీ సీనియర్ నేతలు ఆర్ గణేష్ గుప్తా, కొడిగంటి చంద్రారెడ్డి, దూడల వెంకటేష్ గౌడ్, శంషాబాద్ మాజీ కౌన్సిలర్లు మహమ్మద్ జహంగీర్ ఖాన్, సంజయ్ యాదవ్, మేకల వెంకటేష్ ముదిరాజ్, మాజీ ఎంపీటీసీలు గౌతమి అశోక్, శ్రీనివాస్ తదితర పార్టీ నేతలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జగద్గురు పత్రీజీ పిరమిడ్ ధ్యాన మందిర 3వ వార్షికోత్సవం



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 5 ( నగరనిజం ) : పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు సాయినగర్ కాలనీలోని జగద్గురు పత్రీజీ పిరమిడ్ ధ్యాన మందిరం 3వ వార్షికోత్సవం సందర్భంగా కమిటీ వారి ఆహ్వానం మేరకు స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యా విజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం పిరమిడ్ ధ్యాన మందిరం సభ్యులు తాజా మాజీ కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యా విజేందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దామోదర్ రెడ్డి, కూకటపల్లి లక్ష్మీ, రాజేష్ పూలే, లత, విజయలక్ష్మి, చంద్రశేఖర్, రామ్ మోహన్, బండి శ్రీనివాస్, నర్సింగ్ రావు, రమేష్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చేరువు మాదారం గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెడతా

- కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి యడవల్లి శ్రీను



ఖమ్మం:(నగర నిజం బ్యూరో), డిసెంబర్ 5, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో మేజర్ గ్రామపంచాయతీ చేరువు మాదారంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి యడవల్లి శ్రీను బరిలో ఉన్నారు. తనకు గ్రామ ప్రజలు సర్పంచ్ గా అవకాశం ఇస్తే చేరువు మాదారం గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెడతానని తెలిపారు. తీర్చిదిద్దుతానన్నారు. గ్రామంలో హాస్పటల్ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు.చేరువు మాదారం గ్రామాన్ని అన్ని రంగాలలో ముందు ఉంచుతానని ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తానని చేరువు మాదారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తన గెలవబోతున్నానని తెలిపారు.ఒక్క ఛాన్స్ ఇస్తే తిరుమలాపురం గ్రామాన్ని రూపురేఖలు మారుస్తా

## బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కమ్మదన ప్రవీణ్



ఖమ్మం ( నగర నిజం బ్యూరో ) డిసెంబర్ 5, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం తిరుమలాపురం గ్రామం బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కమ్మదన ప్రవీణ్ బరిలో ఉన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు సర్పంచ్ గా ఓక్క ఛాన్స్ ఇస్తే తిరుమలపురం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని తెలిపారు.గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన మినరల్ వాటర్ అందిస్తానని ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేకూరేలా కృషి చేస్తానని గ్రామంలో అన్ని రోడ్లు సిసి రోడ్లుగా మారుస్తానని తెలిపారు.

# నగరనిజం

# జిల్లా అనుబంధం

## జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ టేబుల్ టెన్నిస్ పోటీలకు సాహితీ కళాశాల విద్యార్థిని గద్దల సిరి ఎంపిక




ఖమ్మం:( నగర నిజం బ్యూరో)డిసెంబర్ 5, తెలంగాణ రాష్ట్రం తరపున జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ టేబుల్ టెన్నిస్ పోటీలలో పాల్గొనేందుకు జిల్లా కేంద్రం లో సాహితీ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థిని గద్దల సిరి అత్యంత ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది .ఈనెల 25వ తేదీ నుండి చెన్నై (తమిళనాడు) వేదికగా జరగనున్న ప్రతిష్టాత్మకమైన జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ లో సిరి తన ప్రతిభను చాటనుంది. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారిని గద్దల సిరి (సాహితి జూనియర్ కాలేజీ ఖమ్మం నందు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యనభిసిస్తూ) ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో నిత్యం సాధనలో తన ఆట తీరుతో జాతీయ స్థాయి జట్టులో చోటు దక్కించుకోవడం ఖమ్మం జిల్లాకే గర్వకారణం.జాతీయ స్థాయిలో క్రీడాకారిని సిరి ఎంపిక కావడం పట్ల పలువురు క్రీడా ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.జిల్లా క్రీడా మరియు యువజన అధికారి (డి వై ఎస్ ఓ) సునీల్ కుమార్ రెడ్డి,జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు బాలసాని విజయకుమార్, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి యాస రామారావు,స్కూల్ గేమ్స్ అడ్వైజర్ శ్రీ సైదులు సిరిని అభినందించారు.టేబుల్ టెన్నిస్ క్రీడలో అత్యుత్తమంగా తీర్చిదిద్దటంలో ఖమ్మం పటేల్ స్టేడియం టేబుల్ టెన్నిస్ కోచ్ సాంబమూర్తి చేసిన కృషిని,ఆయన అంకిత భావాన్ని సిరి తల్లిదండ్రులు ప్రత్యేకంగా కొనియాడారు.ఆయన శిక్షణలోనే తమ కూతురు సిరి ఈ స్థాయికి చేరుకున్నదని వారు అన్నారు. జాతీయ స్థాయిలో స్థానాన్ని సాధించేందుకు శిక్షణ ఇచ్చిన కోచ్ సాంబమూర్తికి సిరి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.క్రీడాకారిణి సిరి మాట్లాడుతూ జాతీయస్థాయిలో స్థానం సంపాదించడం అనేది క్రీడాకారుల కల జాతీయ స్థాయిలో ఆడే అవకాశం వచ్చింది ఈ క్రీడలో ఇది ఒక పెద్ద గౌరవంగా భావిస్తానని,అందుకు మా కోచ్ సాంబమూర్తి కి నా కృతజ్ఞతలు. దీనికి కృషి, క్రమశిక్షణ మరియు క్రీడలో సరైన శిక్షణ అవసరమని,అందుకు కష్టపడి పని చేయటం,సరైన మార్గనిర్దేశం ఎంతో అవసరం ఉంటుందని అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో చక్కని ఇండోర్ స్టేడియం, క్రీడాకారుల పట్ల ఆశక్తి కలిగిన ప్రభుత్వ అధికారులు సునీల్ కుమార్ రెడ్డి,క్రీడాకారులకు తోడ్పాటును అందించే టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాలసాని విజయ్ కుమార్, టేబుల్ టెన్నిస్ జిల్లా కార్యదర్శి ఓలేటి సాంబమూర్తి కోచ్ గాను మాకు దొరకటం మా అదృష్టంగా భావిస్తున్నామని వారికి క్రీడాకారుల తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## వనస్థలిపురంలో 'విభ ది లేబుల్' సారీస్ జ్యూవెలరీ షోరూం ఘనంగా ప్రారంభం





ఎల్బీనగర్, డిసెంబర్ 5, (నగర నిజం) వనస్థలిపురం డివిజన్‌లో కొత్తగా ప్రారంభించిన "విభ ది లేబుల్ సారీస్ అండ్ జ్యూవెలరీ" షోరూం ను డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి శనివారం ప్రారంభించారు. సాంప్రదాయ చీరలు, ఆధునిక డిజైన్ల ఆభరణాలు ఒకే చోట అందుబాటులోకి రావడం మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నిర్వాహకులు "తాండ్ర శంకర్ రెడ్డి, సుభాషిని, శ్రవణ్ కుమార్ రెడ్డి, సమత" తెలిపారు. ప్రారంభోత్సవంలో మాట్లాడుతూ కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి, ఇలాంటి వ్యాపార కేంద్రాలు ప్రాంతీయ వాణిజ్య అభివృద్ధికి తోడ్పడతాయని, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి శ్రీనివాసపురం కాలనీ ప్రెసిడెంట్, సీనియర్ సిటిజన్ ప్రెసిడెంట్, నాగార్జున కాలనీ మోహన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అభ్యుదయ నగర్ కాలనీ ప్రెసిడెంట్ గంగి రెడ్డి, క్రిస్టియన్ కాలనీ ప్రెసిడెంట్ హరేందర్ రెడ్డి, మల్లికార్జున్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ నర్సిరెడ్డి, శ్రీనివాసపురం కాలనీ సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బంద్ కు పార్టీలకు అతీతంగా అందరూ సహకరించాలి

**• స్థానిక ప్రజలందరూ శాంతియుతంగా నిరసన తెలుపుదాం: బిజెపి నాయకులు**

బడంగ్పేట్ డిసెంబర్ 5 (నగర నిజం)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో ఉన్న 27 అర్బన్ మున్సిపాలిటీలను జిహెచ్ఎంసిలో విలీనం చేస్తూ వాటికి జోన్లో కేటాయిస్తూ విడుదలైనటువంటి జీవోలో భాగంగా బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ను సౌత్ జోన్ లో ఉన్నటువంటి



చార్మినార్ జోన్ లో విలీనం చేయడాన్ని నిరసిస్తూ రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు ఆదేశాల మేరకు శనివారం ఉదయం 9 గంటలకు బడంగ్ పేట్ కార్పొరేషన్ వ్యాప్తంగా బంద్ కు పిలుపునివ్వడంతో పాటు కార్పొరేషన్ ఆఫీస్ ఎదుట శాంతియుత నిరసన కార్యక్రమం చేపడుతున్నామని కావున అన్ని పార్టీలకు సంబంధించినటువంటి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలందరూ ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని మన ప్రాంతాన్ని రక్షించుకుందామని తెలిపారు. ఈ బంద్ లో విద్యా సంస్థలు వ్యాపారస్తులు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా పాల్గొనగలరు.

# తాత్కాలికంగానే ఛార్మినార్ జోన్ లోకి బడంగ్ పేట కార్పొరేషన్

బడంగ్పేట్ డిసెంబర్ 5 (నగరనిజం)పాలన సౌలభ్యం కోసం మాత్రమే పాత జోన్ల పరిధిలోకిప్రజల అభిష్టానం మేరకే ప్రజాపాలన కొనసాగుతుందిఈ



రోజు బడంగ్ పేట్ మున్సిపల్ కి సంబందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బడంగ్ పేట్ గ్రామంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేసి స్థానిక ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.లో విలీనం చేసిన శివారు మున్సిపాలిటీలకు కొత్త జోన్లు ఏర్పాటు చేసే వరకు పాత జోన్లల్లో కొనసాగిస్తామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తుక్కుగూడ పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశంలో చెప్పిన విషయం ఈ సందర్భంగా ప్రజలకు తెలపాల్సిన అవసరం ఉందని వారన్నారు.బడంగ్ పేట కార్పొరేషన్ ను తాత్కాలికంగానే ఛార్మినార్ జోన్ లో విలీనం చేసినట్లు స్పష్టం చేశారు.పాలన సౌలభ్యం కోసమే 27 పురపాలికలను అందుబాటులో ఉన్న సర్కిల్స్, జోన్ల పరిధిలోకి తీసుకున్నారు.బడంగ్ పేట కార్పొరేషన్ సైతం మహేశ్వరం నియోజకవర్గంలో త్వరలో ఏర్పాటు చేయనున్న కొత్త జోన్ పరిధిలోకి తీసుకొస్తామని కే ఎల్ ఆర్ మాకు చెబుతూ ఈ విషయాన్ని మున్సిపల్ ప్రజలకు తెలపాలని చెప్పారు . ప్రజల అభిష్టం మేరకు తప్పకుండా బడంగ్ పేట కార్పొరేషన్ ను ఛార్మినార్ జోన్ నుంచి మార్చుతామని... త్వరలో ఏర్పాటు కానున్న కొత్త జోన్ లోకి వస్తుందన్నారు. నాయకులకు జోన్లు, సర్కిల్స్, విలీన ప్రక్రియపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని... అందువల్ల ప్రజలు ఆందోళన చెందవద్దని కాంగ్రెస్ పార్టీ తరపున నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, గడ్డన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, సుభాన్ యాదవ్ ,నవారు మల్లా రెడ్డి ,పెద్దబావి సుదర్శన్ రెడ్డి ,విజయ్ కుమార్ ,రాళ్ళ గూడెం శ్రీనివాస్ రెడ్డి ,గట్టు బాలకృష్ణ ,కుమార్ ,శ్రీధర్ ,రవికాంత్ రెడ్డి ,అయిలమ్మ ,సామ వరుణ్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ క్లస్టర్ 1,2 అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి రామిడి వీర కర్ణ రెడ్డి బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: నాగోల్ సీఐ మక్బూల్ జానీ

ఎల్బీనగర్, డిసెంబర్ 5, (నగర నిజం) రాచకొండ కమిషనరేట్ పరిధిలోని నాగోల్ పోలీస్ స్టేషన్ సీఐ మక్బూల్ జానీ ఆధ్వర్యంలో బండ్లగూడ ఆనంద్ చౌరస్తా వద్ద కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్, డ్రగ్స్, ట్రాఫిక్ రూల్స్ విషయాలపై ప్రజలకు





విస్తృత అవగాహన కల్పించారు. సీఐ మక్బూల్ జానీ మాట్లాడుతూ ు మొబైల్ దొంగిలింపు కేసులు పెరుగుతున్నాయని, ముఖ్యంగా బస్సుల్లో ఎక్కేటప్పుడు జేబులో ఉన్న ఫోన్లను టార్గెట్ చేస్తున్నారని తెలిపారు. ఫోన్ పోయిన వెంటనే సిమ్ కార్డు బ్లాక్ చేయించుకోవడం, బ్యాంకింగ్ యాప్‌లను బ్లాక్ చేయడం ద్వారా పెద్ద నష్టం తప్పించుకోవచ్చని సూచించారు. సైబర్ మోసాల నేపథ్యంలో ఓటిపి, లింకులు, క్యూఆర్ కోడ్లు ఎవరికీ షేర్ చేయకూడదని హెచ్చరించారు. ఆన్‌లైన్ ఇన్వెస్ట్మెంట్, పార్ట్ టైం జాబ్స్, లోన్ యాప్‌ల పేరుతో ప్రజలను మోసం చేసే ఘటనలు ఎక్కువవుతున్నాయని చెప్పారు. లోన్ యాప్‌ల ద్వారా డబ్బులు తీసుకున్న తర్వాత వేధింపులకు గురిచేస్తున్నారని, ఇలాంటి సమస్యలు ఎదురైతే వెంటనే 1930 కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజలు సైబర్ అవగాహనతో ఉంటే మాత్రమే ఈ తరహా మోసాల నుంచి రక్షించుకోవచ్చని సీఐ మక్బూల్ జానీ పేర్కొన్నారు.

# కుకునూరు పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన లలిత కనకయ్య ముదిరాజ్

కుకునూరుపల్లి మండలం , డిసెంబర్,5,(నగరనిజం): మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో కుకునూరుపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఇండ్ల లలిత కనకయ్య తన వార్డ్ మెంబర్ అభ్యర్థులతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ



అభివృద్ధి కోసం మీ ముందుకు వచ్చానని, నిస్వార్ధంగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. అందరికీ అందుబాటులో ఉంటానని, ప్రజా సమస్యల పట్ల అనుభవం, పనిచేసే తత్వం, సమాజసేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు. గతంలో ప్రజల దీవెనలతో ఎంపీటీసీగా పనిచేసి పలు అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేశానని,దాదాపు 30 ఏళ్లుగా భవన నిర్మాణ కార్మిక రంగంలో ఉన్నానని గ్రామంలో దాదాపు 300 ఇండ్లు నిర్మాణంలో పాలుపంచుకోవడం జరిగిందని, గ్రామం పై పూర్తి అవగాహన ఉందని తెలిపారు. గ్రామ సర్పంచిగా అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి గజ్వేల్ నియోజకవర్గం లోని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇస్తున్నానని అన్నారు. గ్రామ ప్రజలు మహిళలు ముఖ్యంగా యువత మీ అమూల్యమైన ఓటు మాకు మా వార్డు మెంబర్ అభ్యర్థులకు వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు.

# బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా మల్లం కనకవ్వ ఐలయ్య నామినేషన్

**• పజా సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి, సంక్షేమానికి కృషి**

కుకునూరుపల్లి, డిసెంబర్ 5 ( నగరనిజం ) : మండల కేంద్రంలో గ్రామ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా మల్లం కనకవ్వ ఐలయ్య, వార్డు సభ్యులు శుక్రవారం గ్రామపంచాయతీ క్లస్టర్లో అధికారుల సమక్షంలో నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మల్లం కనకవ్వ



ఐలయ్య మాట్లాడుతూ కుకునూరుపల్లి గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. గ్రామ ప్రజలకు తాము నిరంతరం అందుబాటులో ఉంటూ సైనికుడిలా సేవలందిస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఆదుకోవడంలో తాము ఎల్లప్పుడూ ముందుంటానని చెప్పారు. గ్రామాభివృద్ధిలో యువత పాత్ర చాలా కీలకమని, యువతను ప్రోత్సహించాలని కోరారు. నిష్పక్షపాతంగా నిబద్ధతతో బాధ్యతాయుతంగా ఉండి గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు సాయ,శక్తులా కృషి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. యువతకు అన్ని విధాలా అండగా ఉంటానన్నారు. గ్రామ ప్రజలకు చేదోడు,వాదోడుగా ఉండి సేవలను అందిస్తానని పేర్కొన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు పాటుపడతానని అన్నారు. గ్రామం కోసం, గ్రామాభివృద్ధి కోసం శ్రమించే యువనాయకుడిని సర్పంచ్ గా గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. కావున గ్రామ ప్రజలంతా ఆశీర్వదించి ఓటు ద్వారా మద్దతు తెలిపి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన గ్రామ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, మాజీ ఎంపిటిసి భూమా గౌడ్, మాజీ కోఆప్షన్ అజీమొద్దీన్, సుధాకర్, బాల లింగం, కనకయ్య, బాలయ్య, యాదగిరి, స్వామి, అనిల్, రాజు, మధు, సంపత్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు

# కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలో అయ్యప్ప స్వాముల అన్నదాన చేసిన సిద్ధాపూర్ ఎల్లారం శేఖర్ రెడ్డి



షాద్ నగర్, 5 డిసెంబర్ (నగర నిజం):కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ దేవాలయంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం దేవాలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వాములకు భక్తి భావంతో సిద్ధాపూర్ ఎల్లారం శేఖర్ రెడ్డి అన్నదానం నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు ఎర్రవెల్లి నాగరాజు చారి, దాసరి నరసింహ, గుబ్బ కిరణ్ గుప్తా, గోపి ఆంజనేయులు, నరసింహ, కిషోర్, పిట్టల శేఖర్ గౌడ్, ఎలక్ట్రిషన్ బాలు గౌడ్, బైండ్ల శ్రీకాంత్ స్వామి, జవాజి వంశీ స్వామి, పెండ్యాల అరుణ్ స్వామి, చరణ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.అయ్యప్ప మాలధారణ సమయంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు భక్తి భావాన్ని మరింతగా పెంపొందించేలా ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

# ప్రసన్న ప్రియ అయ్యప్ప భక్త సమాజము ఆధ్వరంలో 41వ రోజు నిత్యాఅన్నదానం, పడిపూజ

**• అన్నదాత , పడిపూజ ప్రభులు అనసూయ చిదంబరం, లలిత వెంకటేశ్వర్లు (సివిఆర్ చిట్స్), అన్నపూర్ణ వెంకటేశ్వర్లు, కుటుంబ సభ్యులు, దంపతులు**





మన్సూరాబాద్, డిసెంబర్ 5, (నగరనిజం) మన్సూరాబాద్, సహారా రోడ్ లోని శ్రీ మహా గణపతి, సుబ్రహ్మణ్య, లలితా కామేశ్వర స్వామి, శ్రీ దాసాంజనేయ, నవగ్రహ సహిత శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయము, ప్రసన్న ప్రియ అయ్యప్ప భక్త సమాజము సౌజన్యంతో నిత్యా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. వీరి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అన్నదాతలు ఆధ్వర్యంలో సుమారుగా 500 మంది అయ్యప్ప భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ... నిత్యాన్నదానం కి సహకరించిన అన్నదాత ప్రభులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని కమిటీ సభ్యులు కోరారు.

# వజ్రాయుదాంలాంటి ఓటు హక్కును అమ్ముకోవద్దు

**• అగ్రకులాల బెదిరింపులకు లోగొద్దు .. ఓటు ఒక ఆయుధం లాంటిది**

**• కరెక్టు సమయం ఆలోచించండి మిత్రమా**

**• జోగులాంబ గద్వాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తట్టే మహేష్ పిలుపు**



జోగులాంబ గద్వాల డిసెంబర్ 5 (నగరనిజం న్యూస్ )వజ్రాయుదాంలాంటి ఓటు హక్కును అమ్ముకోవద్దు అగ్రకులాల బెదిరింపులకు లోగొద్దు .. ఓటు ఒక ఆయుధం లాంటిది కరెక్టు సమయం ఆలోచించండి మిత్రమా అని జోగులాంబ గద్వాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తట్టే మహేష్ పిలుపు ఓటర్లకు పిలుపునిచ్చారు. 500 నోటుకు, కోటర్ సీసకు, చికెన్ ముక్కకు ఓటు అమ్ముకొని ఆత్మగౌరవం చంపుకోవద్దని హితవు పలికారు. ఓటు మన తల్లి, చెల్లి, కొడుకు లాంటిదని,ఓటు హక్కును అమ్ముకోవద్దని, అమ్ముకోవడం వల్ల మీ ఓటు ప్రజాస్వామ్యాన్ని బలిచేస్తుందని తప్పుడు వ్యక్తులను ఎన్నుకునేలా చేస్తుందనీ అన్నారు ఓటు అమ్ముకోవడం పౌరుల గొంతును బలహీనపరుస్తుందనీ మరియు సమాజంలో అవినీతిని పెంచుతుందనీ డబ్బు లేదా బహుమతులు ఇచ్చే అభ్యర్థులు తరచుగా వారి సొంత ప్రయోజనాల కోసం పనిచేస్తారు, ప్రజలకు కాదన్నారు.

**• ఓటు అమ్ముకోవడం వల్ల కలిగే నష్టాలు:**

ప్రజాస్వామ్యం బలహీనపడటం: మీరు మీ ఓటును అమ్మినప్పుడు, మీరు దానిని ప్రజాస్వామ్యం చేయలేని విధంగా దాని విలువను కోల్పోతారు. మీ ఓటును డబ్బుతో మార్చుకోవడం అనేది మీ ప్రజాస్వామ్య బాధ్యతను విడిచిపెట్టడం లాంటిది.

తప్పుడు అభ్యర్థులను ఎన్నుకోవడం: ఓటు కొనుగోలు చేసే అభ్యర్థులు తరచుగా ప్రజా సంక్షేమం కంటే తమ సొంత ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తారు. దీనివల్ల ప్రజా సంక్షేమానికి హాని కలిగించే అభ్యర్థులు అధికారంలోకి వస్తారు.

పౌరుల గొంతును బలహీనపరచడం: ఎక్కువ మంది ఓట్లు వేసినప్పుడే ప్రజల గొంతు బలంగా వినిపిస్తుంది. ఓటు అమ్మడం వల్ల ఓటర్ల సంఖ్య తగ్గుతుంది, దీనివల్ల వారి సమస్యలు, ఆందోళనలు విస్మరించబడతాయి.

అవినీతి పెరుగుదల: ఓటు అమ్మడం అనేది ఒక రకమైన అవినీతి. ఇది సమాజంలోకి మరింత అవినీతిని తీసుకువస్తుంది, ఎందుకంటే ప్రజలు డబ్బు కోసం తమ హక్కులను వదులుకుంటారు.

అసమానత పెరుగుదల: డబ్బు, బహుమతులు వంటివి దుర్భర పరిస్థితుల్లో ఉన్న ఓటర్లను ప్రభావితం చేస్తాయని భావిస్తుంటారు. డబ్బు చెల్లించలేనివారు అన్యాయానికి గురయ్యే ప్రమాదం ఉందని అన్నారు గ్రామాలు అభివృద్ధి కావాలంటే గ్రామానికి మంచి సేవ చేసే నాయకులను ఎన్నుకోవాలని, ఓటు తల్లి, తండ్రి బిడ్డల వంటిదని అన్నారు.

# గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



హైదరాబాద్ డిసెంబర్ 5 (నగరనిజం న్యూస్ )ఈ నెల 8,9 వ తేదీలలో ఫ్యూచర్ సిటీ వేదిక గా జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమ ఏర్పాటు పనులను టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పరిశీలించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబులు గ్లోబల్ సమ్మిట్ ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో అందుకు అనుగునంగా ఏర్పాట్లు చేయాలని ఆమె అధికారులకు సూచించారు. ఫ్యూచర్ సిటీ లో గ్లోబల్ సమ్మిట్ జరిగే ప్రాంతాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వెయ్యి మందికి పైగా గ్లోబల్ డెలిగేట్స్ , 500 కు పైగా కంపెనీ ప్రతినిధులు హాజరుకానుండటం తో వారికి ఎలాంటి ఇబ్బంది కాకుండా ఏర్పాట్లు ఉండాలని ఆమె అధికారులను సూచించారు. ఈ కార్యక్రమం లో టీఎస్ఐఐసి ఎండి శశాంక్, సీఈ రవి కుమార్, ఈడి పవన్ , పలువురు ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు , పరిశ్రమల శాఖ అధికారులు పాల్గొన్నారుం.

# బీసీలపై కాంగ్రెస్ ప్రభుత్వ అన్యాయానికి తార్కాణం ఈశ్వర్ చారి ఆత్మహత్య ఘటన

**ఈ దారుణానికి కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలి**

**బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు డిమాండ్**



హైదరాబాద్ డిసెంబర్ 5 (నగరనిజం న్యూస్ )మేడిపల్లిలో బీసీ యువకుడు ఈశ్వర్ చారి ఆత్మహత్య ఘటనపై బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు స్పందించారు.బీసీలపై కాంగ్రెస్ ప్రభుత్వ అన్యాయానికి తార్కాణం ఈశ్వర్ చారి ఆత్మహత్య ఘటన అని విమర్శించారు. రాంచందర్ రావు.మేడ్చల్ –మల్కాజ్ గిరి జిల్లాలోని మేడిపల్లిలో శ్రీ సాయి ఈశ్వర్ చారి అనే బీసీ సామాజిక వర్గానికి చెందిన యువకుడు ఆత్మహత్యాయత్నం చేసి ప్రాణాలు కోల్పోయిన ఘటన తెలంగాణలోని సామాజిక న్యాయం పూర్తిగా కూలిపోయిందనడానికి పెద్ద నిదర్శనం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ హక్కులను అమలు చేయకపోవడం, ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం వివక్షలతో తీవ్ర నిరాశ, ఆవేదనకు గురై సాయి ఈశ్వర్ చారి ఆత్మహత్యాయత్నం చేశాడు. బీసీలను మోసం చేస్తూ, వారి హక్కులను హరిస్తూ, అధికారంలోకి వచ్చి రెండేళ్లైనా ఒక్క వాగ్దానం కూడా నిలబెట్టుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వ వ్యవహారమే ఈ దారుణానికి కారణం. మృతుడు సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం పోచారం గ్రామానికి చెందినవాడు. జీవనోపాధి కోసం కుటుంబంతో కలిసి జీడిమెట్ల సమీపంలోని జగద్గిరిగుట్టలో నివసిస్తూ క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు.బీసీలకు సరైన అవకాశాలు, 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని మాటలు చెప్పి తీరా ఆ హామీని నిలుపుకోకుండా మోసం చేశారు. బీసీలకు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు చెల్లించడం లేదు. బీసీ కార్పొరేషన్లకు నిధులు ఇవ్వలేదు. ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు.. గత కేసీఆర్ ప్రభుత్వం మాదిరిగానే బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తూ బీసీలను నయవంచకు గురిచేస్తోంది. ఈ వివక్షే ఒక యువకుడి మృతికి కారణమైంది. ఇది కేవలం ఒక కుటుంబం బాధ కాదు – ఇది బీసీల పట్ల ప్రభుత్వం చూపుతున్న వ్యవహార శైలికి ప్రతిబింబం. భారతీయ జనతా పార్టీ ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు.. ఈ దారుణానికి కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేసారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలి. బీసీ కార్పొరేషన్లకు నిధులను వెంటనే విడుదల చేయాలి. బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలన్నింటిని క్లియర్ చేయాలి. బీసీల హక్కుల కోసం–తెలంగాణలో సామాజిక న్యాయం కోసం బిజెపి పోరాటం కొనసాగిస్తూనే ఉంటుంది. బీసీలకు కాంగ్రెస్ సర్కారు చేస్తున్న అన్యాయం, అహంకార పాలనకు ముగింపు పలికేది ప్రజలేనన్నారు.

# జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యపై పార్లమెంట్ లో ప్రస్తావించిన ఈటల రాజేందర్




న్యూఢిల్లీ డిసెంబర్ 5 (నగరనిజం న్యూస్ )మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యపై నేడు పార్లమెంట్ లో ఎంపీ శ్రీ ఈటల రాజేందర్ ప్రస్తావించారు.40 లక్షల ఓటర్లతో 70 లక్షల జనాభా కలిగిన మల్కాజిగిరి పార్లమెంట్ లోని జవహర్ నగర్ లో 40 ఏండ్ల కిందట డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేశారు అప్పుడు ఒకటి రెండు చెత్త వాహనాలు వచ్చి చెత్త వేసేవి కానీ ఇవాళ 10వేల టన్నుల చెత్తను ఒకే చోట వేస్తున్నారు. 30 కి.మీ. చుట్టూ అక్కడ నివసిస్తున్న లక్షల మంది ప్రజలు డంపింగ్ యార్డ్ నుండి వచ్చే దుర్వాసన, కీటకాల వల్ల చాలా మంది అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. ఒకే చోట ఇంత పెద్ద డంపింగ్ యార్డ్ ఉండొద్దని 1.5 కోట్ల జనాభా ఉన్నా హైదరాబాద్ నగరంలో నాలుగు మూలలల డంపిగ్ యార్డులు ఏర్పాటు చేయాలని 2017 నుండి చాలాసార్లు చెన్నైలో ఉన్న నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చింది. అయినా ఇప్పటివరకు ఎటువంటి పరిష్కారం చూపలేదు.గౌరవ పర్యావరణ శాఖ మంత్రిగారు ఈ సమస్యను వారి దృష్టిలో పెట్టుకొని ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును త్వరగా అమలు చేసి మా జవహర్ నగర్ మరియు చుట్టూ ప్రాంతాల ప్రజలను ఈ సమస్య నుండి దూరం చేయాలని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు.

# కనుమరుగు అయిన ఫుట్బాల్ క్రీడకు పునర్జీవం

- **సీఎం క్రీడా స్ఫూర్తికి తెలంగాణ రైసింగ్ విజన్ 2047 నిదర్శనం**




హైదరాబాద్ డిసెంబర్ 5 (నగరనిజం న్యూస్ )బీసీఎం క్రీడా స్ఫూర్తితో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రైసింగ్ విజన్ 2047 ఫుట్బాల్ ఆటకు పునర్జీవం ఒకప్పుడు 1958 నుండి 19 80 వరకు హైదరాబాద్ క్రీడాకారులు చాలామంది ఫుట్బాల్ చాటారు అనంతరం కనుమరుగు అయిన ఫుట్బాల్ క్రీడకు పునర్జీవం పోయాలని మంచి సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి గారు లియోమెసి ప్రపంచ క్రీడాకారులని ఈనెల 13 న హైదరాబాద్ రావడం భారతదేశ ప్రముఖులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించడం ప్రపంచ పెట్టుబడిదారులు తెలంగాణలో పెట్టాలని 2047 గ్లోబల్ సమ్మెట్ తో తెలంగాణకు నూతన అవకాశాలు ద్వారాలు తెరిచిన రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అంతర్జాతీయ వేదిక పై నిలిపే దిశగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు అభివృద్ధి పెట్టుబడులు ఇన్నోవేషన్ ప్రతి రంగాలలో గేమ్ చేంజర్ గా మారుతుంది వరంగల్ గ్రేటర్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి అన్నారు ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శ పోలేపాక ప్రసాద్ జేరా?న్ బొల్లం మధు సోలా విజయ్ ఎర్రకోట రామచందర్ మాగంటి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు....

# వెస్సో ట్రస్ట్ సేవలకు ఘనమైన గుర్తింపు



హైదరాబాద్ డిసెంబర్ 5 (నగరనిజం న్యూస్ )హైదరాబాద్ 80 గాంధీనగర్ లో 2000 సంవత్సరంలో స్థాపించబడి, గత 25 సంవత్సరములుగా నిరంతరముగా వృద్ధులకు, బాలలకు, మహిళలకు వివిధ సామాజిక సేవలు అందజేస్తున్న శ్రీ పరాశరి మహిళా సేవా సంస్థ వారు తమ రజతోత్సవ ఉత్సవాలు శుక్రవారం సాయంత్రం చిక్కడపల్లి త్యాగరాజ గాన సభలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనంగా జరుపుకున్నారు. తమ సంస్థ 25 సంవత్సరములు పూర్తి చేసి రజితోత్సవాలు జరుపుకోవడం తమకెంతో ఆనందదాయకమని సంస్థ అధ్యక్షురాలు రామలక్ష్మి మోచర్ల తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో కృషి చేసిన 25 మంది ఉద్ధండులను గౌరవించడం తమకు మరింత ఆనందాన్ని కలుగజేసింది అని ఆమె తెలిపారు. కార్యక్రమానికి అతిధులుగా శలాక రఘునాధ శర్మ, ఎస్కే జయచంద్ర ఐపీఎస్, డాక్టర్ బిక్కి కృష్ణ, డాక్టర్ వోలేటి పార్వతీశం, డాక్టర్ ముక్తేవి భారతి, డాక్టర్ కళా జనార్ధన్ మూర్తి, డాక్టర్ జల్దీ విద్యాధర్, డాక్టర్ జ్యోత్నారావు, ఆచార్య త్రిమూర్తుల గౌరీ శంకర్ తదితర ప్రముఖులు హాజరయ్యారు.కార్యక్రమంలో భాగంగా వెస్సో ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు ను అతిధులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బంగారు తాతారావు మాట్లాడుతూ తాము, తమ సహచరులు 2017 లో స్థాపించిన వెస్సో ట్రస్ట్ రెండు తెలుగు రాష్ట్రాలలో పేదవారికి వివిధ సామాజిక సేవలు అందచేస్తూ, ఇప్పటికి ఎనిమిదిన్నర సంవత్సరాలు పూర్తి చేసుకుని, త్వరలో కోటి రూపాయల టర్నోవర్ అధిగమించ బోతున్న శుభ తరుణంలో, తమ సామాజిక సేవలను గుర్తించి, గౌరవించిన పరాశరి మహిళా సేవా సంస్థ కమిటీ వారికి మరియు సంస్థ అధ్యక్షురాలు రామలక్ష్మి మోచర్ల గారికి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

# వెంకమ్మగూడలో ప్రచారం జోరు

**బ్యాట్ గుర్తుకు ఓటేద్దాం గుండాల సాములయ్య గెలిపిద్దాం**



షాద్‌నగర్, 5 డిసెంబర్ (నగర నిజం):నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి గుండాల సాములయ్యకు ప్రజల మద్దతు పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. నందిగామ మండల పరిధిలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ బియ్యని రజినిత వీరేందర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం బ్యాట్ గుర్తుకు ఓటేసి సాములయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.
అమ్మమ్మలు, తాతలు సహా ప్రతి ఓటరు తన ఓటు విలువను గుర్తించి అభివృద్ధి దిశగా తీర్పు ఇవ్వాలని నాయకులు పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధి, రహదారులు, మంచినీటి సమస్యలు, ప్రజల అవసరాలను తీర్చేందుకు పని చేస్తానని గుండాల సాములయ్య హామీ ఇచ్చారు.ప్రచారంలో గ్రామస్థులు భారీగా పాల్గొని మద్దతు తెలిపారు.

# బాలానగర్ పోలీసుల నాకా బంధీ, రూ. లక్షకు పైగా చలాన్లు వసూలు,19 వాహనాలు సీజ్



కూకట్పల్లి, డిసెంబర్ 05,(నగర నిజం ప్రతినిధి) :రానున్న నూతన సంవత్సర వేడుకల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ లక్ష్యంగా సైబరాబాద్ పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు బాలానగర్ డివిజన్ పరిధిలో పోలీసులు స్పెషల్ డ్రైవ్ నాకా బంధీ నిర్వహించారు. గురువారం రాత్రి బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ గిరి ప్రసాద్ పర్యవేక్షణలో బాలానగర్ సీఐ నర్సింహ రాజు ఆధ్వర్యంలో రంగారెడ్డి నగర్, రాజు కాలనీ దుర్గామాత గుడి ప్రాంతాలలో రాత్రి 9 గంటల నుండి 12 గంటల వరకు నాకాబందీ చేపట్టారు.ముమ్మర తనిఖీలు పెద్ద సంఖ్యలో పోలీసులు ఈ స్పెషల్ డ్రైవ్‌లో బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి పర్యవేక్షణలో ఏకంగా 60 మందికి పైగా పోలీస్ అధికారులు పాల్గొన్నారు. పోలీసులు ప్రధానంగా ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లను విస్తృతంగా తనిఖీ చేశారు. డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సరైన పత్రాలు లేని వాహనదారులపై జరిమానాలు విధించడంతో పాటు కొన్ని వాహనాలను సీజ్ చేశారు.రూ. 1,04,095/– చలాన్లు వసూలు:ఈ స్పెషల్ డ్రైవ్‌లో బాలానగర్ పోలీసులు మొత్తం 643 వాహనాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో 79 వాహనాలకు సంబంధించిన పెండింగ్ చలాన్ల రూపంలో రూ. 1,04,095/– వసూలు చేసినట్లు సీఐ నరసింహ రాజు తెలిపారు. తనిఖీ చేసిన వాహనాల్లో 90 కార్లు, 39 ఆటోలు, 514 ద్విచక్ర వాహనాలు ఉన్నాయి. అంతేకాక, సరైన పత్రాలు లేని 19 వాహనాలను జప్తు చేసినట్లు సీఐ వెల్లడించారు.భవిష్యత్తులోనూ కొనసాగుతాయి.అనంతరం ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ తరహా తనిఖీలు భవిష్యత్తులోనూ కొనసాగుతాయని స్పష్టం చేశారు. వాహనదారులు విధిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వాహన యాజమానులు తప్పనిసరిగా వాహనానికి సంబంధించిన పత్రాలను కలిగి ఉండాలని, నిబంధనల మేరకు నంబర్ ప్లేటు ఖచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

# బీసీ పొలిటికల్ ఫ్రంట్, బీసీ,ఎస్సీ, ఎస్టీ, జాక్ ఆధ్వర్యంలో గాంధీ ఆసుపత్రి వద్ద రోడ్డుపై సమ్మె





మొయినాబాద్, డిసెంబర్ 05 (నగర నిజం): బీసీ పొలిటికల్ ఫ్రంట్, బీసీ,ఎస్సీ, ఎస్టీ, జాక్ ఆధ్వర్యంలో గాంధీ ఆసుపత్రి వద్ద రోడ్డుపైన బైఠాయించి ప్రభుత్వం పైన నిరసన తెలుపడం తో ఐదు కిలోమీటర్ల పొడవున ట్రాఫిక్ జామ్ అయింది. ఈ సందర్భంగా బీసీ పొలిటికల్ ఫ్రంట్ ఛైర్మెన్ బాలగౌని బాల్ రాజ్ గౌడ్, బీసీ,ఎస్సీ, ఎస్టీ, జాక్ డా,,విషారదన్ మహారాజ్, బిసి పొలిటికల్ ఫ్రంట్ వైస్ ఛైర్మన్ ఎస్ దుర్గయ్య గౌడ్, కన్వీనర్స్ ఎల్లి కట్టే విజయ్ కుమార్ గౌడ్, అంబాల నారాయణ మాట్లాడుతూ ఇది ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హత్యనే అని ఈ హత్యకు నైతిక బాధ్యత వహించి వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు..సాయి ఈశ్వర చారి కుటుంబానికి కోటి రూపాయల వెంటనే చెల్లించడమే గాక వారి కుటుంబం లో ఒకరికి వెంటనే ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని,సాయి ఈశ్వర మరణం పట్ల తక్షణమే విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు..సాయి ఈశ్వర చారి మరణం పట్ల ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం,మంత్రులు కనీసం మానవత దృక్పథం తో హాస్పిటల్ వచ్చిన పాపాన పోలేదు.మీకు బీసీల బలిదానాల కన్నా పదవులు ముఖ్యమా అని విమర్శించారు..ఒక పక్కన 42 శాతం రిజర్వేషన్ల ను బొందపెట్టి బీసీల పైన దాడులు చూపిస్తూ, నల్లగొండ జిల్లాలో మంత్రి కోమటి రెడ్డి దుర్మార్గంగా యాదయ్య అనే బీసీ నాయకుని పైన దాడి చేయించి నోట్లో మూత్రం పోయించిన కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ను ఇప్పటి వరకు బర్తరఫ్ చేయక పోవడం ఇది అగ్రవర్ణ ఆధిపత్య దోపిడి దారుల కుట్ర అనివిమర్శించారు..ఇది ప్రజా పాలన కాదు దోపిడి పాలన అని మండి పడ్డారు బీసీలను విద్యాపరంగా ఉద్యోగ పరంగా, రాజకీయ పరంగా అణిచి వేస్తున్న కాంగ్రెస్ పార్టీ నీ భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ ఫ్రంట్ కన్వీనర్ బైరూ శేఖర్, నాగభూషణ్,బీసీ జన సైన్యం రాష్ట్ర అధ్యక్షులు సింగం నాగేష్ గౌడ్, విశ్వకర్మ నాయకులు కృష్ణమాచారి,బోయ సంఘం రాష్ట్ర అద్యక్షులు బోయ గోపి, మధుసూదన చారి,గడ్డమీద విజయ్ కుమార్ గౌడ్, హర్షవర్ధన్, అవ్వారు వేణు,రాఘవేందర్ ముదిరాజ్,దామోదర్ గౌడ్, సల్వాచారి, తదితర నేతలు పాల్గొని నిరసన తెలిపారు

# కొనసాగుతున్న ఇండిగో సంక్షోభం

- **హైదరాబాద్ నుండి దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన 100 విమానాలు రద్దు**
- **హైదరాబాద్ కు 80 విమానాలు రద్దు**
- **ఇండిగో ఎయిర్ లైన్స్ తీరుపై భగ్గుమన్న ప్రయాణికులు**
- **శంషాబాద్ విమానాశ్రయంలో బైఠాయించి ప్రయాణికులు ఆందోళన**




రాజేంద్రనగర్,డిసెంబర్ 5(నగరనిజం ప్రతినిధి):దేశవ్యాప్తంగా ఇండిగో ఎయిర్ లైన్స్ సంస్థలు సంక్షోభం కొనసాగుతోంది. సంక్షోభానికి తెరపడకపోవడంతో ఐదో రోజు కూడా హైదరాబాద్ సహా దేశవ్యాప్తంగా వందలాది సంఖ్యలో విమానాలు రద్దయ్యాయి. దీంతో ఇండిగో ఎయిర్ లైన్స్ అధికారుల తీరుపై ప్రయాణికులు భగ్గుమన్నారు. మరోవైపు ఇండిగో ఎయిర్ లైన్స్ లో నెలకొన్న సంక్షోభాన్ని ఇతర ఎయిర్ లైన్స్ సంస్థలు క్యాష్ చేసుకుంటున్నాయి. విమాన ప్రయాణ చార్జీలను రెండింతలు, మూడింతలు చేసి సొమ్ము చేసుకుంటుండడంతో ప్రయాణికులు గగ్గోలు పెడుతున్నారు.ఇండిగో ఎయిర్ లైన్స్ సంస్థ లో నెలకొంద అంతర్గత సంక్షోభం విమాన యానాన్ని కుదిపేస్తోంది. గడిచిన ఐదు రోజులుగా ఇండిగో ఎయిర్ లైన్స్ లో సంక్షోభం కొనసాగుతుండడంతో హైదరాబాద్ సహా దేశంలోని ప్రధాన నగరాలైన ముంబాయి, బెంగళూరు, గుజరాత్, గోవా, కోల్ కతా మొదలగు ప్రధాన నగరాలకు ఇండిగో విమాన సర్వీసులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. గడిచిన ఐదు రోజులుగా వందలాది సంఖ్యలో విమాన సర్వీసులు నిలిచిపోవడంతో ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. తాజాగా శుక్రవారం నాడు హైదరాబాద్ నుండి దేశంలోని ప్రధాన నగరాలకు వెళ్లాల్సిన సుమారు 84 విమాన సర్వీసులను ఇండిగో ఎయిర్ లైన్స్ రద్దు చేసింది. మరోవైపు దేశవ్యాప్తంగా వివిధ నగరాల నుండి హైదరాబాద్ నగరానికి రావాల్సిన దాదాపు 71 కి పైగా విమాన సర్వీసులు రద్దయినట్లు ఎయిర్ పోర్ట్ వర్గాలు ప్రకటించాయి. శుక్రవారంనాడు విమానాల రద్దు తో శంషాబాద్ విమానాశ్రయంలో హైదరాబాద్ నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు ఆందోళనకు దిగారు. అధికారుల తీరును నిరసిస్తూ ధర్నా చేపట్టారు. దీంతో శంషాబాద్ విమానాశ్రయం ప్రయాణికుల ఆందోళనతో దద్దరిల్లిపోయింది. ఆందోళన చేస్తున్న ప్రయాణికులకు సర్ది చెప్పలేక అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

- **శంషాబాద్ విమానాశ్రయంలో భద్రతను కట్టుదిట్టం చేసిన సీఐఎస్ఎఫ్ అధికారులు**

ఇండిగో ఎయిర్ లైన్స్ సంక్షోభం.... ప్రయాణికుల ఆందోళన నేపథ్యంలో శంషాబాద్ విమానాశ్రయంలో భద్రతను కట్టుదిట్టం చేశారు సీఐఎస్ఎఫ్ అధికారులు. గడిచిన ఐదు రోజులుగా సమస్య ఓ కొలిక్కి రాకపోవడం... హైదరాబాద్ సహా దేశవ్యాప్తంగా ప్రధాన విమానాశ్రయాల్లో ఇండిగో విమాన సర్వీసులు ఎక్కడికి అక్కడ నిలిచిపోవడం తో ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికులు ఆగ్రహం కట్టలు తెంచుకుంటుండడంతో హైదరాబాద్ సహా పలు విమానాశ్రయాల్లో ధర్నాలు చేసేందుకు వెనుకాడడం లేదు. దీంతో ముందస్తు చర్యగా విమానాశ్రయాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు.మరోవైపు శనివారం కూడా ఇదే పరిస్థితి కొనసాగే పరిస్థితి కనిపిస్తోంది.

నగరనిజం

6శనివారండిసెంబర్,2025

## మాత్ పల్లి సర్పంచ్ అభ్యర్థిగా బచ్చలి శ్రీలత మహిపాల్ నామినేషన్

- గ్రామ అభివృద్ధి, సంక్షేమమే తమ ప్రధాన ధ్యేయం



కుకునూరు పల్లి మండలం, డిసెంబర్ 5 ( నగరనిజం ) : మాత్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బచ్చలి శ్రీలత మహిపాల్, వార్డు సభ్యులు శుక్రవారం మేదిన్ పూర్ క్లస్టర్ అధికారుల సమక్షంలో నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి బచ్చలి శ్రీలత మహిపాల్ మాట్లాడుతూ. మాత్ పల్లి గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. గ్రామ ప్రజలకు తాము నిరంతరం అందుబాటులో ఉంటూ సైనికుడిలా సేవలందిస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఆదుకోవడంలో తాము ఎల్లప్పుడూ ముందుంటానని చెప్పారు. గ్రామాభివృద్ధిలో యువత పాత్ర చాలా కీలకమని, యువతను ప్రోత్సహించాలని కోరారు. గ్రామ ప్రజలకు తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. యువతకు అన్ని విధాలా అండగా ఉంటానన్నారు. గ్రామ ప్రజలు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ ,వేణు, మసూద్ ,రాజు, బాలయ్య, కృష్ణ గౌడ్, నర్సింలు, రాజు ,ప్రవీణ్ ,శ్రీను, బాల్ నర్స్, దయాకర్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

## విగ్రహాలకో చౌక్( స్టాట్యూచౌక్ ) పెట్టండి.

- రవీంద్రభారతిలో ఎన్ని విగ్రహాలకు స్థలం ఉంది.
- రవీంద్రభారతిలో ఇంకా ఎన్ని విగ్రహాలకు స్థలంఉంటుంది.
- కనీసం ప్రతి విగ్రహానికి 10 నుంచి 15 అడుగుల విస్తీర్ణం కావాలి.
- ఇలా విగ్రహాలను నింపుకుంటూ పోతే... -భవిష్యత్తులో అమరుల జయంతులు వర్ధంతులకే రవీంద్ర భారతి పరిమితమయ్యే అవకాశం ఉంది.



కూకట్పల్లి డిసెంబర్ 05,(నగర నిజం ప్రతినిధి) :భారత ప్రజలందరి తరపున మీకు నమస్కారాలు ప్రజల పెరుగుదలతో పాటు పురస్కార గ్రహీతలు ప్రవీణులు, సాహితీవేత్తలు,రాజనీతిజ్ఞులు ఇలా ప్రజాప్రాచుర్యం పొందిన మహానుభావుల సంఖ్య దినదినం పెరుగుతూనే ఉంటుంది. కాస్త పలుకుబడి తోడైతే చాలు నగరం నడిబొడ్డులో విగ్రహాలు నిలబెట్టుకోవటానికి పెద్దగా ఆటంకాలు ఉండట్లేదు. విగ్రహాలు ఎవరు పెడుతున్నారు, ఎవరివి పెడుతున్నారనే దానికన్నా ఎక్కడ పెడుతున్నారు అనేది కూడా పర్మిషన్ ఇచ్చే స్థానంలో ఉన్న అధికారులు పాలకులు విచక్షణతో నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఒక్క హైదరాబాద్ నగరాన్ని పరిశీలిస్తే రోజు రోజుకి వలసలు పెరిగి గంట గంటకు జనసాంద్రత పెరుగుతున్న రాష్ట్ర రాజధాని ప్రాంతం ఇది. నగరంలోనూ తెలంగాణ రాష్ట్రంలోనూ అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి అధికారిక అనధికారిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి రవీంద్ర భారతి ఓ ప్రధాన వేదికగా ఉంది. జనాభా పెరిగినంత తేలికగా రవీంద్ర భారతి లాంటి సాంస్కృతిక వేదికల వైశాల్యం పెరగదు కదా. దేశంలోనూ రాష్ట్రంలోనూ ప్రాచుర్యం పొందిన నటులు కళాకారులు రాజకీయ నాయకులు వివిధ రంగాల్లోని నిష్ణాతులు గణనీయమే అయినా కుల,మత, ప్రాంత ప్రభావిత పరిస్థితుల్లో ఎవరిని విస్మరించలేని సంకట స్థితిలో పాలకులు కొట్టుమిట్టాడుతారన్నది నగ్నసత్యం. ఒక ఉద్దేశం కోసం ఏర్పాటు చేసిన స్థలంలో విగ్రహాలను ఏర్పాటు చేసుకుంటూ పోతే భవిష్యత్తులో ఆ స్థలమంతా వివిధ రంగాలలో ఘనత సాధించిన ప్రముఖుల విగ్రహాలతో నిండిపోతే భవిష్యత్తులో ఏ ఉద్దేశంతో రవీంద్ర భారతి, హరిహర కళాభవన్, త్యాగరాయ గానసభ లాంటి సాంస్కృతిక కేంద్రాలు ఏర్పాటు చేసుకున్నామో వాటి ఉద్దేశం నెరవేరదేమో అని సందేహం. పాలకులు తమ తాత్కాలిక ప్రయోజనాల కోసం విగ్రహాలు నెలకొల్పగానే సరిపోదు కదా ఇది మొదలుకొని ఆ విగ్రహాల దగ్గర వారి జయంతి వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించకుండా నియంత్రించగలరా...? ఆ విగ్రహ మూర్తి పలుకుబడో.. ఆయా కాలానికి తగ్గ ప్రాధాన్యతలో వివాదాలకు కేంద్రబిందువు కాకపోరాదు. ఒకే రోజు ఇద్దరు ముగ్గురు విగ్రహమూర్తుల కార్యక్రమాలు ఒకే పరిమిత ప్రదేశంలో నిర్వహించుకోవలసి వచ్చినప్పుడు, ఆ ప్రధాన వేదికలో మరొక పోటీ కార్యక్రమమో, వైరిపక్షాలకు సంబంధించిన కార్యక్రమము కార్యక్రమము ఉంటే ఉద్రిక్త పరిస్థితులు కూడా నెలకొనే సందర్భాలు లేవని చెప్పలేం. అంతేకాకుండా వేదిక బయట ఒక కార్యక్రమం లోపల ఒక కార్యక్రమం నిర్వహించాల్సిన సందర్భాలు కూడా భవిష్యత్తులో కుల మత వర్గ వైశ్యామ్యాలను వివాదాలను పెంచి ఉద్రిక్త పరిస్థితులను పెంపొందించే పెను ప్రమాదాలు ముందు ముందు రాబోను ఉన్నాయని గ్రహించి రవీంద్ర భారతి లాంటి సాంస్కృతిక కేంద్రాల వద్ద ప్రముఖుల విగ్రహాలకు పర్మిషన్ ఇవ్వకుండా జాగ్రత్త పడుతూ...వీలుంటే ఉన్న విగ్రహాలన్నిటిని ప్రభుత్వం చొరవ తీసుకొని ఒక విగ్రహాల చౌక్ ఏర్పాటుచేసినట్లైతే.. భవిష్య త్తులో సాంస్కృతిక సామరస్య వాతావరణానికి దోహదపడగలదని మనవి.

**కొండూరు కోటిబాబు**

**హైకోర్టు అడ్వకేట్,ఎంసీజే,ఎస్ పిటియు, హైదరాబాద్.**

## శబరిమలకు దారేది....?

- విమానాల రద్దుతో అయ్యప్ప స్వాముల అవస్థలు
- శంషాబాద్ విమానాశ్రయంలో రోజంతా పడిగాపులు కాస్తున్న అయ్యప్ప స్వాములు



రాజేంద్రనగర్,డిసెంబర్ 5(నగరనిజం ప్రతినిధి):ఇండిగో ఎయిర్ లైన్స్ సంస్థలో నెలకొన్న సంక్షోభం అయ్యప్ప స్వాములకు తలనొప్పిగా మారింది. తెలంగాణ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి శబరిమల వెళ్లడానికి విమాన ప్రయాణ టికెట్లు బుక్ చేసుకున్న అయ్యప్ప స్వాములు... సంక్షోభానికి తెరపడకపోవడం, విమానాలు టేకాప్ తీసుకోక పోతుండడంతో హైదరాబాద్ నుండి శబరిమల క్షేత్రానికి వెళ్లేందుకు దారి లేక అయ్యప్ప స్వాములు అవస్థలు పడుతున్నారు.గడిచిన ఐదు రోజులుగా ఇండిగో ఎయిర్ లైన్స్ సంస్థలో కొనసాగుతున్న సంక్షోభానికి తెరపడకపోవడంతో అయ్యప్ప స్వాములు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం అయ్యప్పల మాలధారణ సీజన్ కావడంతో హైదరాబాద్ తో పాటు తెలంగాణ వ్యాప్తంగా వేలాది సంఖ్యలో అయ్యప్ప స్వాములు మాల ధారణ చేశారు. ఈ మేరకు దీక్ష చేపట్టే అయ్యప్ప స్వాములు శబరిమల క్షేత్రానికి వెళ్లడానికి నెలరోజుల ముందుగానే విమాన ప్రయాణ టికెట్లు బుక్ చేసుకుంటారు. అయితే గడిచిన ఐదు రోజులుగా ఇండిగో ఎయిర్ లైన్స్ సంస్థలో నెలకొన్న అంతర్గత సంక్షోభం అయ్యప్ప స్వాములకు కొత్త చిక్కులు తెచ్చిపెట్టింది. శంషాబాద్ విమానాశ్రయంలో ఇండిగో విమాన సర్వీసులు టేకాఫ్ తీసుకోక పోతుండడంతోహైదరాబాద్ నుండి కేరళ లోని శబరిమల వెళ్లడానికి ప్రయాణం టికెట్లు బుక్ చేసుకున్న అయ్యప్ప స్వాములు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయ్యప్ప సన్నిధికి చేరుకోవడానికిఇరుముడులు కట్టుకొని వందలాది సంఖ్యలో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంటున్న అయ్యప్ప స్వాములు....శబరిమలకు వెళ్లేందుకు దారి కానరాక అవస్థలు పడుతున్నారు. సమస్యను త్వరగా పరిష్కరించాలని, లేదా ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలని అయ్యప్ప స్వాములు ఇండిగో ఎయిర్ లైన్స్ అధికారులను కోరుతున్నారు.

## మేదిన్ పూర్ సర్పంచ్ అభ్యర్థిగా బూర్గు కనకరాజు నామినేషన్

- గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తా



కుకునూరు పల్లి మండలం, డిసెంబర్ 5 ( నగరనిజం ) : మేదిన్ పూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బూర్గు కనకరాజు, వార్డు సభ్యులు శుక్రవారం మేదిన్ పూర్ క్లస్టర్ అధికారుల సమక్షంలో నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి బూర్గు కనకరాజు మాట్లాడుతూ. మేదిన్ పూర్ గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని గ్రామ ప్రజలకు తాము నిరంతరం అందుబాటులో ఉంటూ సైనికుడిలా సేవలందిస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఆదుకోవడంలో తాము ఎల్లప్పుడూ ముందుంటానని చెప్పారు. గ్రామాభివృద్ధిలో యువత పాత్ర చాలా కీలకమని, యువతను ప్రోత్సహించాలని కోరారు. గ్రామ ప్రజలకు తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. గ్రామ ప్రజలు మాపై నమ్మకంతో ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూర్గు యాదగిరి ,ఆంజనేయులు, గోపీ, చందు ,నరేష్, రాజు, నవీన్, రఘు, శేఖర్, కరుణాకర్, జగన్, భాను, స్వామి, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘంటసాల స్వరం దేవుడిచ్చిన వరం

- ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



కూకట్ పల్లి డిసెంబర్05(నగర నిజం ప్రతినిధి) : తెలుగు నేల ఉన్నంత కాలం ప్రతి ఇంట ప్రతి వేదిక ప్రతి గుడిలో ఘంటసాల పాటలు మారుమ్రోగుతూనే వుంటాయని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ అన్నారు. ఘంటసాల స్వరం దేవుడిచ్చిన వరం, ఘంటసాల పాటలు అజరామరం అని ఆయన కొనియాడారు. శుక్రవారం సీనియర్ పాత్రికేయులు బి. వెంకటేశ్వర్లు తల్లి బి. కృష్ణమ్మ స్మృత్యర్థం, ఘంటసాల వెంకటేశ్వరరావు 103వ జయంతి వేడుకలను కూకట్ పల్లి ప్రెకాస స్టూడియోలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ జ్యోతి ప్రకాశనం చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. కళ పత్రిక ప్రత్యేక సంచిక ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. ఘంటసాల పాటలు ఎంతో ఉల్లాసాన్ని ఇస్తాయని, అలసిన మనసును సేద తీరుస్తాయని ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. నిజాయితీ నిబద్ధత కలిగిన పాత్రికేయ శిరోమణి వెంకటేశ్వర్లు అని, ఆయన గాయకుడుగా కూడా గుర్తింపు పొందడం అభినందనీయం అన్నారు. సినీ నేపథ్య గాయకుడు, సినీ మ్యూజిషియన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రవివర్మ మాట్లాడుతూ ఘంటసాల పాటలు ఎన్ని సార్లు విన్నా తనివి తీరదని, ఘంటసాల పాడిన పాటలు పాడుతూ ఎందరో గాయకులు ఉపాధి పొందుతున్నారని గుర్తు చేశారు. కళ పత్రిక సంపాదకులు డాక్టర్ మహ్మద్ రఫీ మాట్లాడుతూ ఘంటసాల అమర గాయకుడు అని, ఇన్నేళ్లు అయినా ఘంటసాల స్వరాన్ని మించిన స్వరం మరొకటి రాలేదన్నారు. తెలంగాణలో మూడు దశాబ్దాల పాత్రికేయుడిగా తనదైన గుర్తింపు పొంది మంచికి మారుపేరుగా నిలిచిన జర్నలిస్ట్ వెంకటేశ్వర్లు సేవలను గుర్తించి కళ పత్రిక ప్రత్యేక సంచిక విడుదల చేసినట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి మీడియా సెల్ రాష్ట్ర అధ్యక్షులు బి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనకు జర్నలిజం, గానం రెండూ ప్రాణం అన్నారు. ఘంటసాల, బాలూ పాటలు ఇష్టమని, అందుకే ప్రత్యేక సమయం కేటాయించి సంగీత విభావరి నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎసిపి కడారు వెంకటరెడ్డి, ఎసిపి వేముల భాస్కర్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్, సాంఘిక సంక్షేమ శాఖ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ, బిసి సంక్షేమ సంఘం నేత తేళ్ల హరికృష్ణ, తదితరులు పాల్గొని ఘంటసాలకు, బి.కృష్ణమ్మ కు నివాళులు అర్పించారు. జర్నలిస్ట్ వెంకటేశ్వర్లును అభినందించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న, ప్రెకాస నిర్వాహకులు సబిత మట్ల, ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో గాయకులు రవివర్మ, బి. వెంకటేశ్వర్లు, లాలయ్య, పి.శ్రీనివాసరావు, రాధికాశర్మ తదితర 20 మంది గాయకులతో ఎనిమిది గంటల పాటు జరిగిన ఘంటసాల పాటల విభావరి అలరించింది.

## గోపాల్ నగర్ లో నూతనంగా నిర్మిస్తున్న బిటి రోడ్డు పనులు

- ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్.



కూకట్పల్లి డిసెంబర్ 05,(నగర నిజం ప్రతినిధి) :అభివృద్ధి పనులు నిర్మాణాత్మకంగా నాణ్యతతో దీర్ఘకాలం మన్నికతో ఉండేలా ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సూచించారు. కెపిహెచ్బి డివిజన్ పరిధిలోని గోపాల్ నగర్ లో రూ. 80 లక్షలతో నూతనంగా నిర్మించనున్న బిటి రోడ్డు పనులను ఆయన శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరకొరగా చేపడుతున్న ఈ పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిధులు తక్కువైతే అవసరమైన పక్షంలో తాము ప్రభుత్వం నుంచి ఏర్పాటు చేస్తామని నాణ్యత లోపంతో గాని అరకొరగా కానీ పనులు చేపట్టవద్దని రమేష్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్,కొప్పిశెట్టి దినేష్,గంధం రాజు,ఫణీంద్ర,అరవింద్ రెడ్డి,పొడుగు అప్పారావు,శివ చౌదరి,రజిత,రామకృష్ణ,రాజు ముదిరాజ్,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## బిటి రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

- పాల్గొన్న కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు



కూకట్పల్లి డిసెంబర్ 05,(నగర నిజం ప్రతినిధి) :కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు శుక్రవారం రోజు కెపిహెచ్బి డివిజన్లోని గోపాల్ నగర్ లో 80 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత పది ఏళ్ళ కాలంలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో నియోజకవర్గంలోని వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేసుకున్నామని,ఎక్కడికి అక్కడ బీటీ రోడ్లు సిసి రోడ్లు,ఓపెన్ జిమ్ము పార్కులు,ఇండోర్ స్టేడియంలు,అండర్పాస్ బ్రిడ్జిలు ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని గుర్తు చేశారు. ఇప్పటికే నియోజకవర్గంలో దాదాపు 80 శాతం పనులు పూర్తయ్యాయని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిధులు మంజూరైన పనులు కూడా పెండింగ్లో పడిపోయాయని,ఉదాహరణగా ఎప్పుడో మంజూరైన పనులుకు నేడు శంకుస్థాపన చేయాల్సి వచ్చిందని,ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, అధికారులు డిఈ శంకర్, ఎ ఈ శ్రీనివాస్,సూరిబాబు,సైదుబాబు,ధర్మారావు,దొరబాబు,సురేష్ వర్మ, ఎజి రావు,శిరీష్, కిరణ్ కుమార్,భాస్కర్ రెడ్డి,నాయకులు,కార్యకర్తలు,అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆర్నోల్డ్ హైస్కూల్ అర్ధశతాబ్ది వేడుకలు



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 5 (నగర్ నిజాం ప్రతినిధి):అశోక్నగర్లోని సెయింట్ ఆర్నోల్డ్ హైస్కూల్ అర్ధశతాబ్ది (50 ఏళ్ల) వేడుకలు శుక్రవారం జరిగాయి. పాఠశాల ప్రాంగణం విద్యార్థులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులసందడితోకళకళలాడింది. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. జగదీశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు."ఐదు దశాబ్దాల పూర్తి కేవలం మైలురాయి కాదు, అది పాఠశాల నిబద్ధత, విలువలు, సమాజ సేవకు ప్రతిబింబం" అని ఆయన అన్నారు. విద్యావ్యవస్థను బలపర్చడంలో కాంగ్రెస్ పార్టీ పోషించిన పాత్రను ఆయన గుర్తుచేశారు. "ఐఐటీలు, ఐఐఎంలు, ఏఐఐఎంఎస్ల స్థాపనతోపాటు రైట్ టు ఎడ్యుకేషన్, మధ్యాహ్న భోజన పథకం వంటి సంస్కరణలతో దేశ విద్యా రంగానికి పునాది వేసింది కాంగ్రెస్ ప్రభుత్వాలే" అని వివరించారు.తెలంగాణలో సీఎం ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం విద్యా సదుపాయాల ఆధునికీకరణ, అక్షరాస్యత పెంపు, పేద విద్యార్థుల సాధికారత లక్ష్యంగా కృషి చేస్తోందని తెలిపారు. "విద్య అంటే కేవలం పుస్తక జ్ఞానం కాదు ు మంచి పౌరుడిగా తీర్చిదిద్దే విలువల పాఠశాలగా సెయింట్ ఆర్నోల్డ్ నిలిచింది" అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జి, మాదాపూర్ కార్పొరేటర్ మరియు ఆర్సీ పురం కార్పొరేటర్ పుష్పా నాగేశ్ యాదవ్ పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఉత్సాహంగా హాజరయ్యారు. పూర్వ విద్యార్థులు పాఠశాల జ్ఞాపకాలను పంచుకున్నారు.జగదీశ్వర్ గౌడ్ ఉపాధ్యాయుల త్యాగం, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం పాఠశాల ఎదుగుదలకు మూలాధారమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రతిభావంతులు, ఆదర్శ పౌరులు ఈ విద్యాలయం నుంచి వెలువడాలని ఆకాంక్షించారు. సెయింట్ ఆర్నోల్డ్ హైస్కూల్ 50 ఏళ్ల విద్యా ప్రస్థానం, విలువల పునాది!

## పంట నష్ట నివారణ చర్యలు చేపట్టాలని మున్సిపల్ మేనేజర్ కు వినతి



రాయికల్ డిసెంబర్ 05 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో శుక్రవారం శివాజీ గోనకాపురెడ్డి రైతు సంఘం నాయకులు పందుల వలన నష్టపోయిన రైతుల పంటల నష్ట నివారణ చర్యలు చేపట్టాలని రాయికల్ మున్సిపల్ మేనేజర్ వెంకటి కి వినతి పత్రం సమర్పించారు. స్థానిక పందుల పెంపకం దారులపై తగు చర్యలు తీసుకుంటూ రైతుల పంటలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కుంభాల శ్రీనివాస్ రెడ్డి, రైతులు లింగారెడ్డి, మహిపాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రాజు, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# నేనే లేకపోతే,అనే ఆలోచన వస్తే...!!



కూకట్పల్లి డిసెంబర్ 05,(నగర నిజం ప్రతినిధి) :నేనే లేకపోతే,అనే ఆలోచన వస్తే...!!ఒక్కటే గుర్తు పెట్టుకోండి. మీరే లేకపోతే ఈ ప్రపంచం ఇంకా ప్రశాంతంగా ఉంటుంది.ఏదీ ఆగదు.పాత నీరు పోతూనే ఉంటుంది.కొత్త నీరు వస్తూనే ఉంటుంది.నువ్వు లేకపోతే ఈ లోకం ఏమీ ఆగిపోదు.పిచ్చి భ్రమల్లో బతకొద్దు.ఒక సిస్టమ్,ఆర్గనైజేషన్, రిలేషన్‌షిప్ ఇలా దేనిలో ఉన్నవారినైనా ఇంకొకరితో రీప్లేస్ చేయొచ్చు.నేను లేకపోతే ఈ కంపెనీ ఆఫీస్,ఇల్లు రాష్ట్రం,దేశం,ఏమైపోతుందో అని చాలా అనుకుంటారు.ఏం నష్టం లేదు.అన్నీ మామూలుగానే నడుస్తూ ఉంటాయి. మీలో ఉన్న ప్రత్యేక లక్షణం వల్ల జీవితంలో ఈ స్థాయిలో ఉండవచ్చు. మీకున్న అనుభవం, మీరు ఆలోచించే విధానం, మీరు ఆఫీస్‌కు వచ్చినప్పుడు మీతో వచ్చే ఎనర్జీ ఇలా ఎన్నో మంచి లక్షణాలు మీలో ఉండవచ్చు. ఆ విషయంలో మీ స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరు. అయినా,మీ టైమ్ బాగుండకపోయినా, దగ్గర పడినా అందరూ పక్కన పెడతారు.ఎన్నో ఏళ్లు పనిచేసిన కంపెనీలో మీ రిటర్మెంట్ రోజున బాగా భావోద్వేగానికి గురవుతూ మాట్లాడుతూ ఉంటారు. అప్పటివరకూ సాధించిన వాటి గురించి చెబుతూ ఉంటారు. కానీ, ఇటు మీ స్పీచ్ నడుస్తుంటే, మీ యాక్సిస్ కార్డును ఇంకొకడు డి-యాక్టివేట్ చేస్తుంటాడు.మరొకడు మీ అఫీషియల్ మెయిల్ ఐడీ పాస్‌వర్డ్ మార్చేస్తాడు. మీకు కాఫీ ఇచ్చే బాయ్ అప్పటికే మీ డెస్క్ ఖాళీ చేసి, అన్నీ మీ కారులో పెట్టేసుంటాడు. మీ సహచర ఉద్యోగులు మిమ్మల్ని ఎంతో మిస్ అవుతున్నామని కన్నీళ్లతో చప్పట్లు కొడుతూ ఉంటారు.అదే సమయంలో మీ తర్వాత ఆ కుర్చీలో కూర్చొనేవాడు మీ పక్కనే బాధగా నిలబడి,మీ స్పీచ్ అయిపోగానే ఓ పెగ్ వేద్దామని చూస్తుంటాడు. వీడ్కోలు పార్టీ అయిపోగానే అందరూ మిమ్మల్ని మర్చిపోతారు. ఆ తర్వాత జీవితం అంతా ఇంట్లోనే ఆఫీస్ నుంచి ఎవరైనా వచ్చి మీ సలహాలు,సూచనలు తీసుకుంటారని ఎదురు చూడొద్దు. ఎవడూ రాడు. ఏదైనా సలహా కావాలంటే చాట్- జీపీటీని అడుగుతాడు. ప్రపంచం ఎంతో వేగంతో పరుగెడుతోంది. కళ్లు మూసి తెరిస్తే అన్నీ మారిపోతాయి. మనం అందరూ మర్చిపోకూడని విషయం ఏంటో తెలుసా? స్టీవ్‌జాబ్స్‌ను అతను స్థాపించిన సొంత కంపెనీలోనే రెండుసార్లు తీసివేశారు. జీవితమంతా నిరూపించుకుంటూ బతకలేం. మంచి పొజిషన్.. సక్సెస్‌లో ఉన్నప్పుడే అందరికీ గుర్తుంటాం. తర్వాత అందరూ మర్చిపోతారు.నేనే లేకపోతే అని ప్రతి అత్తగారు అనుకుంటుంది. కానీ, కొత్త కోడలు వస్తుంది. ఆమెకంటే ఇల్లు బాగా చూసుకుంటుంది.ఒకరి స్థానాన్ని మరొకరితో భర్తీ చేయడం అనేది అవమానించడం కాదు. మీరు చేయాల్సిన పనులు అక్కడ పూర్తయ్యాయని అర్థం. మిగిలిన జీవితం హాయిగా బతకండి. కొత్త నైపుణ్యాలు నేర్చుకోండి. కొత్త సవాళ్లను ఎదుర్కోండి. మిమ్మల్ని వీరు గౌరవించుకోండి.ఇంకా ఆఫీస్‌ను నెత్తి మీద పెట్టుకుని మోయద్దు. సరదాగా ఉండండి. పవర్,మనీ,సక్సెస్,జీవితాంతం ఉండవు. అవి ఉన్నప్పుడు లేనప్పుడూ బతకడం నేర్చుకోవాలి.ఇది కాలంచే నిర్దేశించ బడిన కాల చక్రం. అన్నీ నిర్దేశించబడిన చట్రంలో జీవనం గడిపి మాయమవ్వాల్సిందే. అది జీవులైనా,నదులైనా,పర్వతాలైనా,గ్రహాలైనా,నక్షత్రాలైనా,తారా మండలాలైనా పుట్టుక,చావు తప్పదు.

# కత్తెర గుర్తుకు ఓటేద్దాం ముడావత్ గబ్రు నాయకులు గెలిపిద్దాం



షాద్ నగర్ 5 డిసెంబర్ (నగర నిజం):నందిగామ మండల పరిధిలోని చాకలి దాని గుట్ట తాండ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న ముడావత్ గబ్రు ప్రచారం వేగం పెంచారు. గ్రామంలో ఇంటింటి తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటేయాలని ప్రజలను కోరుతున్నారు.గ్రామ అభివృద్ధి కోసం పని చేస్తానని, ప్రజలు నమ్మి అవకాశం ఇస్తే గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. చిన్న చిన్న సమస్యల నుంచి పెద్ద అభివృద్ధి పనుల వరకు నిరంతరం పని చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామ పెద్దలు, యువత, మహిళలు ఈ ప్రచారంలో పాల్గొన్నారు.కత్తెర గుర్తుకే మన ఓటు ు గ్రామ అభివృద్ధికే మద్దతు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు తదితరులు ఉన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన



రాయికల్ డిసెంబర్ 05 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలో వడ్డెర కాలనీ గ్రామంలో శుక్రవారం బోదాసు నక్షత్రా అనే చిన్నారికి అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ సుజాత మాట్లాడుతూ.... చిన్నారులకు బాలామృతం తినిపించాలని, చిరుధాన్యాలతో జావా మెత్తగా వండి పిల్లలకు తినిపించాలని సూచించారు. హెచ్ఎం మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు, కారోబార్ జలంధర్, ఆయా లక్ష్మి , తల్లులు, పిల్లలు, పాల్గొన్నారు.

# మన గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా సర్పంచ్ అభ్యర్థి మూడవత్ స్వప్న నామినేషన్



వనపర్తి జిల్లా: నగర నిజం డిసెంబర్ 5 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు)పానుగల్ మండలం పరిధిలోని దావూద్ ఖాన్ పల్లి, ఆకునోని పల్లి తాండ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మూడవత్ స్వప్న-తిరుపతి నాయక్ శుక్రవారం నాడు నామినేషన్ దాఖలు చేశారు. ఆమెతోపాటు 6 వార్డులలో పార్టీ అభ్యర్థులు కూడా తమ నామినేషన్లు సమర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి స్వప్న మాట్లాడుతూ, గ్రామ ప్రజల సేవ కోసం, మీ ఇంటి ఆడబిడ్డగా పనిచేయడానికి ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని తెలిపారు. గ్రామ పంచాయతీని పూర్తిస్థాయి అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం తన ప్రధాన లక్ష్యమని చెప్పారు. అవినీతి లేని పాలన అందించి మన గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.గ్రామ భవిష్యత్తు ప్రజల చేతుల్లో ఉందని, అభ్యర్థులందరినీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నామినేషన్ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సిటిజన్ న్యూస్ - కళాకారుల ఐక్య వేదిక సంయుక్త ఆధ్వర్యంలో


**ఘనంగా పద్మశ్రీ ఘంటసాల 103వ జయంతి వేడుకలు**



వనపర్తి జిల్లా: నగర నిజం డిసెంబర్ 5 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు) వనపర్తి జిల్లా కేంద్రంలోని గురువారం నాడు సిఐటియు కార్యాలయ భవనంలో గురువారం 4 డిసెంబర్ 2025 సిటిజన్ న్యూస్ సీఈఓ డి.రవిప్రసాద్ అధ్యక్షతన వనపర్తి కళాకారుల ఐక్యవేదిక సంయుక్త ఆధ్వర్యంలో గాన గంధర్వులు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు 103వ జయంతి వేడుకల సందర్భంగా స్వరాంజలి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈనేపథ్యంలో కార్యనిర్వాహకులు,జర్నలిస్టు డి.రవిప్రసాద్ ను కళాకారులు శాలువాతో సన్మానించి అభినందించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజాన్ని పీడిస్తున్న అసాంఘిక కార్యకలాపాలను రూపుమాపుటకు ఇలాంటి వేదికలు ఎంతైనా అవసరమని వాటిని ప్రోత్సహించడం మన అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జబ్బార్, గంధం నాగరాజు, గాయకులు, గాయనీ మనులు రిటైర్డ్ టీచర్ సత్తార్, నందిమల్ల రాములు, ఉపాధ్యాయులు రవిప్రసాద్ గౌడ్, గంధం రాజు, వెంకట్ పి ఈ టి, ఉపాధ్యాయురాలు శ్రీమతి సుజాత, ఉపాధ్యాయులు నరేందర్, బ్రహ్మయ్య చారి, కార్యక్రమ నిర్వాహకులు గంధం రవి, మోహన్, సంజీవరావు మరియు సంగీత అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యావంతులు సామాజిక సేవ చేయాలి

**సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్**



వనపర్తి జిల్లా: నగర నిజం డిసెంబర్ (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు ) వనపర్తి జిల్లా విశ్రాంత ఉద్యోగులు విద్యావంతులు తమవంతు సామాజిక సేవలో పాల్గొనాలని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు.మూడున్నర దశాబ్దాలు ఉపాధ్యాయుడిగా ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి శుక్రవారం నాడు జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల నందిపహాడ్ నారాయపేట జిల్లా లో ఉద్యోగ విరమణ చేసిన వెంకట్ రామ్ రెడ్డి ని మహబూబ్ నగర్ పట్టణం భగీరత కాలనీ లోని ఆయన నివాసంలో సాహితీ కళావేదిక పక్షాన శాలువ జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ ఉద్యోగ విధులు నిర్వహించి రిటైర్డ్ అవుతున్న విద్యావేత్తలు తమ విశ్రాంత సమయంలో సామాజిక సేవలో పాల్గొంటూ పలువురికి మార్గదర్శకం కావాలని అన్నారు.ప్రధానోపాధ్యాయుడిగా వెంకట్ రామ్ రెడ్డి విద్యార్థుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేశారని జిల్లా విద్యాశాఖలో కూడా ఆయన తన సేవలు అందించారని శంకర్ గౌడ్ తెలిపారు.ఈనాటి కార్యక్రమంలో వ్యాఖ్యాత భైరోజు చంద్ర శేఖర్, యువకవి రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం బీసీల రిజర్వేషన్ ను వెంటనే అమలు చేయాలి

**ఈశ్వరచారికి ఘనంగా నివాళులర్పించిన బీసీ సంఘాలు**




వనపర్తి జిల్లా: నగర నిజం డిసెంబర్ (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు)బీసీల రిజర్వేషన్ కోసం ప్రాణ త్యాగం చేసిన ఈశ్వరాచారి ఆత్మ శాంతించాలంటే వెంటనే ప్రభుత్వం రిజర్వేషన్ అమలు చేయాలని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. శుక్రవారం నాడు పట్టణ పాలిటెక్నిక్ ప్రాంగణంలో బీసీ సంఘాల నాయకులు ఈశ్వరాచారికి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా బిసి కులాల వారు అణగదొక్కబడుతూనే ఉన్నారని ఆనేపథ్యంలో ప్రస్తుత ప్రభుత్వం నలభై రెండు శాతం రిజర్వేషన్లు ను అమలు పరుస్తామని నేడు ఆ మాట మరచి ప్రభుత్వం వ్యవహరించడం సబబు కాదని పార్లమెంటులో తొమ్మిదవ అధికరణం ద్వారా బీసీ వర్గాలకు న్యాయం చేయాలని శంకర్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈనాటి కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ న గట్టు యాదవ్,ఉంగ్లం తిరుమల్ ,బిసి ,ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు మధు,కుర్మయ్య,గంధం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్వాల్ గూడ లో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**వెంకటాపురం పూర్ణచంద్ర ముదిరాజ్ స్వామి సారథ్యంలో మహా పడిపూజ**

**మహా పడిపూజను ఘనంగా నిర్వహించిన మహేష్, జనార్ధన్ రెడ్డి అయ్యప్ప గురు స్వాములు**

**మహా పడిపూజకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న మణికొండ మున్సిపల్ మాజీ ఛైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్, రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్**



రాజేంద్రనగర్,డిసెంబర్ 5(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్వాల్ గూడ లో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. వెంకటాపురం పూర్ణచంద్ర ముదిరాజ్ స్వామి సారథ్యంలో... మహేష్, జనార్ధన్ రెడ్డి గురుస్వాముల ఆధ్వర్యంలో మహా పడిపూజ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకకు కాంగ్రెస్ సీనియర్ నేత మణికొండ మున్సిపల్ మాజీ ఛైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్ తో పాటు రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అయ్యప్ప మాలధారణ చేసిన స్వాముల బృందం.... శుక్రవారం నాడు వెంకటాపురం పూర్ణచంద్ర ముదిరాజ్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ మేరకు అత్యంత భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వామికి మహా పడిపూజ నిర్వహించిన స్వాములు....గురుస్వాముల ఆశీర్వాదం తీసుకున్నారు.మహా పడిపూజ అనంతరం బిక్ష స్వీకరించారు. ఈ వేడుకకు మణికొండ మున్సిపల్ మాజీ ఛైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్ తో పాటు రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్, శంషాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప గురు స్వాములు మహేష్, వెంకట్ రెడ్డి ఆశీర్వాదం తీసుకున్న కస్తూరి నరేందర్ ముదిరాజ్,జెల్లపల్లి నరేందర్ అయ్యప్ప స్వాములతో కలిసి బిక్ష స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కస్తూరి నరేందర్ ముదిరాజ్, జెల్లపల్లి నరేందర్..... అయ్యప్ప స్వాములు అత్యంత కఠోర దీక్షలతో స్వామివారిని కొలుస్తుంటారని చెప్పారు. నియమ నిష్ఠలతో కూడిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొనడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. అయ్యప్ప స్వాములు దీక్షలు సఫలీకృతం కావాలని కస్తూరి నరేందర్ ముదిరాజ్, జెల్లపల్లి నరేందర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మహా పడిపూజకు ముఖ్యఅతిథిగా హాజరైన మణికొండ మున్సిపల్ మాజీ ఛైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్, జెల్లపల్లి నరేందర్, శంషాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్ ను శంషాబాద్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వెంకటాపురం పూర్ణచంద్ర ముదిరాజ్ స్వామి, కొత్వాల్ గూడ హనుమాన్ దేవాలయ కమిటీ ఛైర్మన్ గంధం రవీందర్ ముదిరాజ్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కొత్వాల్ గూడ అయ్యప్ప స్వామి సన్నిధానం స్వాముల తో పాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన గృహ ప్రవేశానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన

**మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి**



నగరనిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 5 :::వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు
మల్కన్గిరి గ్రామానికి చెందిన అశోక్ గౌతమ్ తాండూరు పట్టణం గ్రీన్ సిటీ కాలనీలో నూతనంగా నిర్మించిన గృహ ప్రవేశానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన పైలెట్ రోహిత్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి పంజుగుల శ్రీశైల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి.. ఆశీర్వదించండి...

**కందనెల్లి లో జోరుగా ప్రచారం నిర్వహించిన సర్పంచ్ అభ్యర్థి భూమే యాదమ్మ**

**కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటితో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి..**



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 5:::స్థానిక సంస్థల ఎన్నికలలో తనకు అవకాశం ఇచ్చి సర్పంచ్ గా గెలిపించి.. ఆశీర్వదించాలని వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం కందనెల్లి సర్పంచ్ అభ్యర్థి భూమే యాదమ్మ అన్నారు. శుక్రవారం కందనెల్లి గ్రామంలో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి భూమే యాదమ్మ, శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, డివిఏంసి సభ్యులు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం నిర్వహించారు.గ్రామ అభివృద్ధికై అమూల్యమైన ఓటును కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటితో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సర్పంచ్ గా తనకి అవకాశం ఇవ్వాలని, ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి గ్రామంలో నెలకొన్న సమస్య లను పరిష్కరిస్తామని అన్నారు. గ్రామ పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ప్రచార కార్యక్రమంలో కందనెల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు, వార్డ్ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామస్తులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి సోని పడాల

**బ్యాట్ గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి..**



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 5 ::: వికారాబాద్ జిల్లాపెద్దేముల్ మండలం కందనెల్లి గ్రామంలో బిఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి సోని పడాల గ్రామంలో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. సోని పడాల గ్రామస్తులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు.సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని.. బ్యాట్ గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని సోని పడాల ఓటర్లను అభ్యర్థించారు.ప్రజలకు సేవ చేయాలన్న తపన ఉందని, గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేయాలన్నదే తన లక్ష్యం అని అన్నారు.తనకు అవకాశం ఇచ్చి సర్పంచ్ గా భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను ఆమే కోరారు. ప్రచార కార్యక్రమంలో స్వరాజ్, మహేష్, బలరాం, శ్రీనివాస్ రెడ్డి, మఠపు మల్లేశం, పడాల ఆనందం, సర్వేశ్వర్ రెడ్డి, నర్సిములు భూమె, , మురళీ గౌడ్, రవి కుమార్, అవినాష్, ఏజాజ్, నాయూమ్, వార్డ్ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నగరనిజం

6శనివారండిసెంబర్,2025

# చెన్నారం గ్రామంలో..నలుగురు సర్పంచ్ అభ్యర్థులు, ఏడవ వార్డ్ సభ్యులకు కొనసాగనున్న ఎన్నికలు

**ఏకగ్రీవం అయిన ఏడుమంది వార్డ్ సభ్యులు**



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 5::: వికారాబాద్ జిల్లా చెన్నారం గ్రామంలో నలుగురు సర్పంచ్ అభ్యర్థులకి, ఏడవ వార్డ్ సభ్యులకు లో ఎన్నికలు కొనసాగనున్నాయి. అదేవిదంగా.. చెన్నారంలో ఏడు మంది వార్డ్ సభ్యులు ఏకగ్రీవం అయ్యారు. ఏకగ్రీవం అయిన వార్డ్ సభ్యులు కుర్వ శాంత, కొణింటి సువనప్ప, కొరని ఈశ్వరమ్మా, నర్సమ్మ, పానదుల అక్షిత, సవారీ నర్సిములు, బెన్నూర్ రాములు తదితరులు ఉన్నారు.

# గ్రామ అభివృద్ధి - ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీవాణి రమేష్ గౌడ్ ని ఆశీర్వదించి, గెలిపించండి..

**ఉంగరం గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించండి**

**తాండూర్ బుయ్యని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 5::: వికారాబాద్ జిల్లా యాలాల మండలం జంటుపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా శ్రీవాణి రమేష్ గౌడ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని.. తద్వారా గ్రామాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. గ్రామ అభివృద్ధి – ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీవాణి రమేష్ గౌడ్ ని గెలిపించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు విజయ్ కుమార్, శరన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ఆశలప్ప, కిష్టప్ప, రామ్ చందర్, ఎల్లప్ప, అంజిలప్ప, మల్లయ్య, మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి - ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీనివాస్ ని ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించి,భారీ గెలిపించండి

**తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 5:: వికారాబాద్ జిల్లా యాలాల మండలం పగిడిపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా శ్రీనివాస్ ని ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజా రిటీతో గెలిపించాలని.. తద్వారా గ్రామాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. గ్రామ అభివృద్ధి – ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీనివాస్ ని గెలిపించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, యాలాల్ మండలఎస్సీ సెల్ అధ్యక్షుడు నర్సిము లు, ప్రవీణ్ తాండూరు నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షుడు, బసంత్ వార్డ్ నెంబర్ 8, కృష్ణవేణి వార్డ్ నెంబర్ 7, వెంకట్ వార్డ్ నెంబర్ 5, లక్ష్మణ్ వార్డ్ నెంబర్ 6, సావిత్రమ్మ వార్డ్ నెంబర్ 3, అంజిలప్ప వార్డ్ నెంబర్ 2, మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రామ మందిరం పునర్నిర్మాణ పనులు

**దాతల సహకారంతో ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి**



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 5::వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణం ఇంద్రనగర్‌లోని ఏకైక రామ మందిరం పునర్నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా ఆలయ అంతరాలయ గడప పూజా కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ శుభ కార్యకమానికి డాక్టర్ జనార్ధన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయానికి గడప దాతలైన హౌసుల సత్యం, రవీందర్ కుమార్ పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఆలయ పునర్నిర్మాణ మహాకార్యంలో భక్తులు ముందుకు వచ్చి, తమ వంతు సహకారాన్ని ఉదారంగా అందించాలని కోరారు. దాతల సహకారంతో ఆలయాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో రామ మందిరం అధ్యక్షులు శ్రీనివాస్, అధ్యక్షులు కే. శేఖర్, బోయరాజు, యాదగిరి చారి, ఉపాధ్యక్షులు దోమ శ్రీనివాస్,కే వెంకటేష్ ,కోశాధికారి అంజిల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిలు ఆనంద్ కుమార్, మొగులప్ప, రాము చారి, ప్రవీణ్ కుమార్, హనుమయ్య, నర్సింల, భద్రప్ప, దౌల్తాబాద్ నర్సింలు, కృష్ణ, చందు, శ్రావణ్, అనిల్ కుమార్, తిరుపతి, యాదవచారి, రమేష్. లు ఉన్నారు.

# డిసెంబర్ 7 ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా విజయవంతానికి కొత్తపేటలో బీజేపీ సమీక్షా సమావేశం





ఎల్బీనగర్, డిసెంబర్ 5, (నగర నిజం) కొత్తపేట డివిజన్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నేడు సమీక్షా సమావేశం నిర్వహించారు. డిసెంబర్ 7, 2025న ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద జరగనున్న మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఏర్పాట్లు, కార్యాచరణపై ఈ సమావేశంలో నేతలు చర్చించారు. డివిజన్ అధ్యక్షుడు మంచి రాజేష్ కుమార్ అధ్యక్షత వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్, డివిజన్ ఇంచార్జ్ బండారి భాస్కర్, జిల్లా కార్యదర్శి వగ్గుల సుందర్ నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకోటి పవన్ కుమార్ మాట్లాడుతూ..."ఎన్నికల ముందు ప్రజలకు భారీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైంది. ప్రజలకు ఇచ్చిన మాటలు నిలబెట్టుకోకుండా ప్రభుత్వం వెనక్కి తగ్గింది. దీనికి నిరసనగా జరిగే ఇందిరా పార్క్ మహా ధర్నా ప్రజల సమస్యలను బలంగా వినిపించే వేదిక. కొత్తపేట డివిజన్ నుండి కార్యకర్తలు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొని దీన్ని చారిత్రకంగా నిలబెట్టాలి" అని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు వజీర్ కుమార్ గౌడ్, జంగారెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ కాటా విజయ గౌడ్, మహిళా అధ్యక్షురాలు వైజయంతి, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# తుర్కయంజాల్ మున్సిపాలిటీని ఎల్బీనగర్ జోన్ లో కలపాలి

**ప్రభుత్వం తక్షణమే అధికారికంగా జీవో రిలీజ్ చేయాలి**

**తుర్కయంజాల్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహ రెడ్డి**



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 5 ( నగరనిజం ) : తుర్కయంజాల్ మున్సిపాలిటీని ఎల్బీనగర్ జోన్ లో కలపాలని తుర్కయంజాల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు ఎలిమినేటి నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ... తుర్కయంజాల్ మున్సిపాలిటీని చార్మినార్ జోన్లో కలడాన్ని బీజేపీ గురువారం చేసిన నిరసనకు ప్రభుత్వం తలొగ్గి తుర్కయంజాల్ మునిసిపాలిటీని ఎల్బీనగర్ జోన్లో కలపడం సంతోషకరమైన విషయమన్నారు. కానీ ఆధార బాదరగా శాస్త్రీయ పద్ధతి లేకుండా జీవో లేకుండా రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి జోన్ మార్పిడి చేయడం ఏదైతే ఉందో దాన్ని బీజేపీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. తక్షణమే ప్రభుత్వం జీవో రిలీజ్ చేసి తుర్కయంజాల్ మున్సిపాలిటీని ఎల్బీనగర్ జోన్లో కలపాల్సిందిగా బీజేపీ తరుపున డిమాండ్ చేశారు. జీవో రిలీజ్ చేసేవరకు బీజేపీ పోరాటం ఆగదన్నారు. ఇలా ఏ జోన్లో పడితే ఆ జోన్లో కలపడం ఎలాంటి జిఓ లేకుండా కలపడాన్ని బీజేపీ వ్యతిరేకహిస్తుందన్నారు. చార్మినార్లో కలిపేటప్పుడు ఎలాగైతే ప్రభుత్వం ద్వారా కలిపారో ఎల్బినగర్ లో కలపడం కూడా ప్రభుత్వం ద్వారా కలపాలని బీజేపీ డిమాండ్ చేశారు. ప్రభుత్వం గతంలో చార్మినార్లో కలపడం వెనకాల ఏదో బలమైన రాజకీయ కుట్ర దాగి ఉండని బీజేపీ అభిప్రా యపడుతుందని వారు పేర్కొన్నారు. వెంటనే జీవో విడుదల చేసి ఎల్బీనగర్ జోన్ లో కలపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సి మోర్చా రాష్ట్ర కోశాధికారి బచ్చిగళ్ల రమేష్, తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం వైస్ చైర్మెన్ కొత్త రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు తూళ్ల నరసింహ గౌడ్, కొండ్రు పురుషోత్తం, బలదేవా రెడ్డి, మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు గుండాకృష్ణ, అరని నాగరాజ్, ప్రధాన కార్యదర్శులు కొలను రవీందర్ రెడ్డి, నందగిరి సురేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# జై గురుదేవ క్యాటరింగ్ లో రుచికరమైన వెజ్ ఫుడ్



చంపాపేట్/ నగర నిజం : చంపాపేట్ లో ప్రొపరైటర్ అండ్ చెఫ్ రవీందర్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన జై గురుదేవ క్యాటరింగ్ రుచికరమైన బ్రేక్ ఫాస్ట్ అండ్ లంచ్ అందిస్తుంది. ఈ సందర్భంగా చెఫ్ రవీందర్ మాట్లాడుతూ ఎంతో అపార అనుభవంతో మంచి రుచికరమైన సుచి శుభ్రతతో అన్ని రకాల వెరైటీలలో వెజ్ ఫుడ్ ఐటమ్స్ తమ కాటరింగ్ ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. సిటీ, మిగతా ప్రాంతాలకు తాము కేటరింగ్ చేస్తామని అన్నారు. రేట్లు చాలా రీజనబుల్ అని మెనూ ప్రకారము ఉంటాయని అన్నారు. అట్లాగే మాది సన్ సిటీ లో కూడా ఒక బ్రాంచ్ ఉందని అక్కడి నుంచి కూడా కేటరింగ్ చేస్తున్నామని అన్నారు. శుభకార్యాలకు మిగతా కార్యాలకు అన్నిటికీ బ్రేక్ ఫాస్ట్, ఫుడ్, స్నాక్స్ అందజేస్తున్నామని అన్నారు. అన్ని మాలలు వేసుకునే స్వాములకు ప్రత్యేకంగా ఫుడ్ క్యాటరింగ్ చేస్తామని అన్నారు. ఒక్కసారి మీరు మా ఫుడ్ ఆర్డర్ చేస్తే మళ్లీ మళ్లీ ఆర్డర్ చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. మరిన్ని వివరాల కొరకు 9849483294 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా సూచించారు.

# విశేష ప్రజా ఆదరణ పొందుతున్న ఓం సాయి డ్రైవింగ్ స్కూల్





మలక్పేట్/నగర నిజం: మలక్పేట్ పరిధి ముసరంభాగ్ లోని అరోరా కాలేజ్ వెనకాల ప్రోపరైటర్ అండ్ లేడీ ట్యూటర్ వల్లి నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఓం సాయి డ్రైవింగ్ స్కూల్ లో లేడీస్ అండ్ జెంట్స్ కు కార్ డ్రైవింగ్ నేర్పిస్తున్నారు. ప్రత్యేకంగా లేడీస్ కు మాత్రం స్కూటీ నేర్పిస్తున్నారు. ఈ సందర్భంగా లేడీ ట్రైనర్ వల్లి మాట్లాడుతూ గత 25 ఏళ్ల నుండి అపార అనుభవంతో తాను జెంట్స్ అండ్ లేడీస్ కి కార్ డ్రైవింగ్ నేర్పిస్తున్నామని అన్నారు. ప్రత్యేకంగా లేడీస్ కి మాత్రం స్కూటీ నేర్పిస్తున్నామని అన్నారు. సైకిల్ తొక్కడం రాని వాళ్ళకి కూడా లేడీస్ కి స్కూటీ నేర్పిస్తామని పేర్కొన్నారు. ఈ డ్రైవింగ్ స్కూల్ ఏర్పాటు చేయడం ముఖ్య ఉద్దేశం మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఎవరిపై ఆధారపడవద్దని వారే సొంతంగా కారు డ్రైవింగ్, టూ వీలర్ డ్రైవింగ్ చేసుకోవాలని కాంక్షతో ఏర్పాటు చేశానని అన్నారు. అట్లాగే తాను కుట్టు మిషన్ కూడా నేర్పిస్తానని అన్నారు. మా దగ్గర ప్రత్యేకత ఏమిటంటే ముగ్గురికి నలుగురికి ఒకేసారి నేర్పించకుండా ఒక్కరికి ఇండివిజువల్ గా డ్రైవింగ్ నేర్పిస్తామని అన్నారు. ఎందుకంటే మహిళలు తమ పనులకు సమయం వృధా కాకుండా నేర్చుకున్న సౌలభ్యం తాము అందిస్తున్నామని అన్నారు. కాగా జెంట్స్ కి లేడీస్ కి సపరేట్ సపరేట్ గా నేర్పిస్తామని అన్నారు. కావున ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం పరుచుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు 9390919301, 9652057982 ఇక్కడ వల్లి ట్రైనర్ తమకు చాలా ఓపికతో జాగ్రత్తగా సులువుగా డ్రైవింగ్ నేర్పిస్తున్నారని ఓం సాయి డ్రైవింగ్ స్కూల్లో ట్రైనింగ్ తీసుకుంటున్న వారు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# మన గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా సర్పంచ్ అభ్యర్థి మూడవత్ స్వప్న నామినేషన్



వనపర్తి జిల్లా: నగర నిజం డిసెంబర్ 5 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు)పానుగల్ మండలం పరిధిలోని దావూద్ ఖాన్ పల్లి, ఆకునోని పల్లి తాండ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మూడవత్ స్వప్న–తిరుపతి నాయక్ శుక్రవారం నాడు నామినేషన్ దాఖలు చేశారు. ఆమెతోపాటు 6 వార్డులలో పార్టీ అభ్యర్థులు కూడా తమ నామినేషన్లు సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి స్వప్న మాట్లాడుతూ, గ్రామ ప్రజల సేవ కోసం, మీ ఇంటి ఆడబిడ్డగా పనిచేయడానికి ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని తెలిపారు. గ్రామ పంచాయతీని పూర్తిస్థాయి అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం తన ప్రధాన లక్ష్యమని చెప్పారు. అవినీతి లేని పాలన అందించి మన గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. గ్రామ భవిష్యత్తు ప్రజల చేతుల్లో ఉందని, అభ్యర్థులందరినీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నామినేషన్ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# దుప్పల్లి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బీసు వెంకటయ్య ప్రజాసేవ కోసం దూసుకెళ్తున్న నాయకుడు!





వలిగొండ డిసెంబర్6( నగర నిజం) యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండలం దుప్పల్లి గ్రామందుప్పల్లి గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బీసు వెంకటయ్య ప్రజాసేవనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు. గ్రామ ప్రజల గుండెల్లో చోటు సంపాదించుకుంటూ, అభివృద్ధి పట్ల తనకున్న అంకితభావాన్ని ఎక్కడా తగ్గించకుండా ఎదురుగాలులు వీచినా ముందుకు దూసుకెళ్తున్నారు. గ్రామ అభివృద్ధి కోసం నడిచే నాయకుడు ఎలా ఉండాలి అనే దానికి బీసు వెంకటయ్య గారే ప్రత్యక్ష ఉదాహరణ. "ప్రజాసేవే నా కర్తవ్యం" అనే నమ్మకంతో ఇంటింటికీ తిరుగుతూ, ప్రజల సమస్యలు వింటూ, ప్రతి ఒక్కరితో హృదయపూర్వకంగా కలుస్తున్న ఆయనపై గ్రామస్తుల్లో మంచి అనుబంధం ఏర్పడింది. ఇతర పోటీదారులు బట్టలు ఇస్త్రీ చేసి ఓటు అడిగినావెంకటయ్య మాత్రం సేవను ఆయుధంగా, ప్రమాణం చేసిన మాటను హామీగా తీసుకుని ప్రజల్లో నమ్మకాన్ని పెంచుకుంటున్నారు. దుప్పల్లి గ్రామ అభివృద్ధి కోసం తన జీవితాన్ని అంకితం చేస్తానని, పారదర్శక పాలనతో ప్రతీ ఇంటికి న్యాయం చేసే సర్పంచ్‌గా నిలుస్తానని చెబుతున్నారు. గ్రామంలో నీటి సమస్యలు, రహదారులు, వెలుతురు, పేదల సంక్షేమం, యువతకు అవకాశాలు, వృద్ధులకు ఆదరణ%ౌ% ఇలా ఏ రంగం చూసినా వెంకటయ్య విశేష ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. "ఓటేసి గెలిపించండి మీ సేవలో ప్రతి క్షణం ఉండేందుకు సిద్ధంగా ఉన్నాను" అంటూ ప్రజల మద్దతు కోరుతున్నారు. దుప్పల్లి గ్రామంలో ఈసారి ఎన్నికల్లో ప్రజల ఆశలను నెరవేర్చగల అభ్యర్థి ఎవరు? అనే ప్రశ్నకు సమాధానంగా చాలామంది బీసు వెంకటయ్య పేరునే ముందుకు తెస్తున్నారు. ప్రజల సేవ కోసం పుట్టిన నాయకుడు బీసు వెంకటయ్యకు ప్రజలు మంచి మద్దతు అందిస్తున్నారు.